
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక





వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060



సంపుటి : 1 సంచిక : 311 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 311 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 27 September 2024 PAGES : 8 PRICE : 5/-


## కర్ణాటకలో సీబీఐకినో ఎంట్రీ

- సీఎం సిద్ధ రామయ్య ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్రంలో సీబీఐకి బహిరంగ సమ్మతిని రద్దు చేసిన ప్రభుత్వం
- ముడా కుంభకోణం కేసు నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల సరసన చేరిన కర్ణాటక
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక అనుమతి తీసుకుంటేనే సీబీఐ దర్యాప్తునకు అవకాశం
- సీబీఐ పక్షపాతంతో వ్యవహరిస్తున్నందునే ఈ నిర్ణయం తీసుకున్నామన్న కాంగ్రెస్




## పట్టాలపైకి కొత్త డబుల్ డెక్కర్ రైళ్లు!

- భారతీయ రైల్వే కీలక నిర్ణయం..
- తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు
- త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు
- ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో కేవలం ప్రయాణికులు మాత్రమే వెళ్లేందుకు అవకాశం





## రెడ్‌బుక్ అమలు స్టార్ట్ అయ్యింది

- ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు
- డిక్లరేషన్ సాంప్రదాయాన్ని జగన్ పాటిస్తే బాగుంటుంది!
- మంత్రి నారా లోకేశ్ సూచన
- దేవుడి జోలికెళితే ఏమవుతుందో జగన్ ఎన్నికల్లో చూశారన్న లోకేశ్
- మనం ఏ మతానికి చెందినా, అన్ని మతాలను గౌరవించాలని హితవు
- రెడ్ బుక్ పని ప్రారంభమైంది... తప్పుచేసిన వారిని వదలబోమని వార్నింగ్

**శ్రీకాకుళం**

శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం నేపథ్యంలో, మాజీ సీఎం జగన్ ఈ నెల 28న తిరుమల వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని నిర్ణయించుకోవడం తెలిసిందే. అయితే, జగన్ తన తిరుమల పర్యటన సందర్భంగా ఆలయంలో డిక్లరేషన్ ఇస్తే బాగుంటుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ సూచించారు. మనం ఏమతానికి చెందిన వారమైనా అన్నిమతాలను గౌరవించాలని హితవు పలికారు. - మిగతా3లో

# మద్యం షాపులన్నీ రద్దు

- సర్కార్ కీలక ఆర్డినెన్స్ జారీ..!
- మద్యం విధానంలో మార్పులు
- గతంలోలాగే రిటైల్ షాపులకు వేలం పాటల ద్వారా అనుమతులు
- అక్టోబర్ 1 నుంచి కొత్త లిక్కర్ పాలసీ రాబోతుంది
- 2014-19 వరకు ఉన్న మళ్లీ పాత విధానంలోనే మద్యం దుకాణాల్లో లిక్కర్ విక్రయాలు



**అమరావతి**

ఏపీలో మద్యం షాపులపై ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం షాపుల ద్వారా భారీ ఎత్తున అవినీతి జరిగిందని అధికార కూటమి ఆరోపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు మద్యం విధానంలో మార్పులు చేయబోతోంది. ఇందుకు సన్నాహకంగా ఇవాళ కీలక ఆర్డినెన్స్ జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఉన్న మద్యం షాపులన్నీ రద్దు కాబోతున్నాయి. వీటి స్థానంలో ప్రైవేటుకు ఈ బాధ్యత అప్పగిస్తారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు వరకూ మద్యం షాపుల నిర్వహణ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే ఉండేది. అప్పట్లో వేలం పాటల ద్వారా మద్యం షాపుల్ని కేటాయించే వారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ విధానం రద్దు చేసి స్వయంగా ప్రభుత్వమే షాపుల్ని పెట్టి మద్యాన్ని అమ్మించింది. ఇందుకోసం భారీగా ఉద్యోగుల్ని కూడా నియమించింది. అలాగే కరోనా సమయంలో సైతం టీచర్లను మద్యం షాపుల వద్ద అమ్మకాల్ని నియంత్రించేందుకు కాపలా పెట్టింది. వీటిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ అధికారంలోకి రాగానే కొత్త మద్యం విధానం అమల్లోకి తెస్తామని ఎన్నికల్లో మూడు పార్టీలు హామీ ఇచ్చాయి. దీని మేరకు అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం విధానం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందు కోసం ఇప్పటికే అమల్లో ఉన్న ప్రభుత్వ మద్యం షాపుల్ని రద్దు చేస్తూ ఇవాళ ఆర్డినెన్స్ జారీ చేశారు. వీటి స్థానంలో గతంలోలాగే రిటైల్ షాపులకు వేలం పాటల ద్వారా అనుమతులు ఇవ్వబోతున్నారు. దీంతో ప్రభుత్వం మద్యం వ్యాపారం చేస్తోందన్న అపప్రద కూడా తొలగిపోనుంది. రాష్ట్రంలో టీడీపీ హయాంలో 2014-19 వరకు ఉన్న మళ్లీ పాత విధానంలోనే మద్యం దుకాణాల్లో లిక్కర్ విక్రయాలు జరపనున్నారు. - మిగతా3లో

## జనసేనలో చేరిన వైసీపీ నేతలు

- జనసేనలో చేరిన బాలినేని, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య... కండువా కప్పిన పవన్ కల్యాణ్
- ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి
- నేడు పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిక
- సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా జనసేనలోకి ఎంట్రీ
- పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్న పవన్



**అమరావతి**

వైసీపీకి భారీ షాక్ తగిలింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి సహా మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య జనసేనలో చేరారు. మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి నాయకులను స్వాగతం పలికారు. ఈ ముగ్గురితో పాటు వైసీపీ కీలక నాయకులు జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నాయకులు అవనపు విక్రమ్, అవనపు భావన, ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్పీటీసీ యాదాల రత్నభారతి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. కీలక నేతలు ఒకేసారి జనసేనలో చేరడంతో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న వేళ.. కీలక నాయకులంతా వైసీపీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. - మిగతా3లో



## తిరుపతిలో పోలీస్ యాక్ట్!

- జగన్ తిరుమల పర్యటన నేపథ్యంలో కీలక ఉత్తర్వులు..
- నిరసనలు, సభలు ర్యాలీలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి
- నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

**అమరావతి**

ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా తిరుపతిలో ఆంక్షలు విధించారు. జిల్లాలో పోలీస్ యాక్ట్ విధించారు. ఈ మేరకు గురువారం నాడు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 25 వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. అప్పటివరకు నిరసనలు, సభలు ర్యాలీలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని - మిగతా3లో

## నీలాంటి వాళ్లకు టీడీపీలో స్థానం లేదు

- విజయసాయి, అచ్చెన్న మధ్య పేలుతున్న మాటల తూటాలు
- పంచభూతాలను కూడా కబ్జా చేసే నికృష్టుడివి అన్న అచ్చెన్న
- చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందేనని వ్యాఖ్య
- భగవంతుడు తమకు ప్రజలకు సేవ చేసే బుద్ధి ఇచ్చాడని



**అమరావతి**

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, టీడీపీ నేత, మంత్రి అచ్చెన్నాయుడు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కమ్మ కుల పార్టీ టీడీపీలోకి వచ్చేందుకు తాను ప్రయత్నించానా అని అచ్చెన్నపై విజయసాయి మండిపడ్డ సంగతి తెలిసిందే. అచ్చెన్న శరీరాకృతిని కించపరిచే వ్యాఖ్యలు కూడా చేశారు. విజయసాయి వ్యాఖ్యలకు అచ్చెన్న అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. విజయసాయిరెడ్డీ... నీలాగా ఆర్థిక - మిగతా3లో

# జనసేనలో చేరిన వైసీపీ నేతలు..

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా బాలినేని శ్రీనివాసరెడ్డి, కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేశారు. బాలినేని మంత్రిగానూ పనిచేశారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డితో బాలినేనికి బంధుత్వం ఉంది. అయినప్పటికీ వైసీపీ అధ్యక్షుడి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేని ఆ పార్టీని కాదని జనసేనలో చేరినట్లు తెలుస్తోంది. జగన్ బంధువు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సాయంత్రం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో... బాలినేనికి అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పి, జనసేనలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఇటీవలే బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇక, వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా బాలినేనితో పాటు ఇవాళ జనసేన పార్టీలో చేరారు. ఉదయభాను, కిలారి రోశయ్యలకు జనసేనాని పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పవన్ వారికి సూచించారు.

**వైసీపీకి వరుస షాక్‌లు..**

బాలినేని, కిలారు, సామినేని బాటలోనే మరికొందరు నాయకులు పయనించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరో వారం రోజుల్లో కీలక నేతలు జగన్‌కు గుడ్‌బై చెప్పి జనసేనలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజీనామా చేసిన నాయకులు సైతం టీడీపీ, జనసేనలో చేరతారంటూ ప్రచారం జరుగుతోంది. పార్టీని వీడుతున్న వారిని బుజ్జగించే



ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం లేనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జగన్ వైఖరి నచ్చకపోవడంతోనే వీళ్లంతా పార్టీని వీడుతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. కీలక నాయకులు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో కేడర్ సైతం జనసేనలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా కీలక నేతల అనుచరులు మొదట పార్టీలో చేరుతుండగా.. దశలవారీ ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీలోకి తీసుకురానున్నట్లు చర్చ జరుగుతోంది.

**సందడి వాతావరణం..**

జనసేనలో వైసీపీ కీలక నాయకుల చేరిక నేపథ్యంలో మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యతో పాటు వారి అనుచరులు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయం నిర్మాణ పనుల కారణంగా ఒక్కో నాయకుడి వెంట లోపలకు నలుగురిని మాత్రమే అనుమతించారు. భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చిన తరుణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# రెడ్‌బుక్ అమలు స్టార్ట్ అయ్యింది

-మొదటిపేజీ తరువాయి

తాము చర్చి, మసీదులకు వెళ్లినపుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటామని స్పష్టం చేశారు. జగన్ దేవుడి జోలికి వెళితే ఏమైందో గత ఎన్నికల్లో మీరంతా చూశారు అని లోకేశ్ వ్యాఖ్యానించారు. శ్రీకాకుళంలో ఓ పాఠశాల పరిశీలన అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. “తిరుమల వెళతానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సాంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుంది. తిరుమల లడ్డూ నాణ్యతా లోపంతో పాటు అనేక సమస్యలను భక్తులు యువగళం పాదయాత్రలో నా దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చాక టీటీడీని ప్రక్షాళన చేయాలని ఈవోకు చెప్పాం. నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ రూ.250 కోట్లు ఉండాలన్న నిబంధనను వైవి సుబ్బారెడ్డి రూ.150 కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారు? తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశాం. ఆ కమిటీ విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయి. ఇప్పుడు తిరుమల లడ్డూ క్వాలిటీ బాగుందని వైసీపీ ప్రజాప్రతినిధులు కూడా చెబుతున్నారు.

**జగన్ మాదిరి మేం పారిపోయే వ్యక్తులం కాదు!**

జగన్ లా మేం పారిపోయే వ్యక్తులం, కాదు. ఇప్పటికే పెన్షన్లు,



మెగా డీఎస్సీ హామీలను అమలు చేశాం. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు. పథకాల అమలుపై మాకు చిత్తశుద్ధి ఉంది. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. జగన్ లా పరదాలు కట్టుకుని మేం తిరగడంలేదు. తప్పు చేయకపోతే వారు ఎందుకు భయపడ్డారు? ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలమధ్య ప్రజావేదిక నిర్వహిస్తున్నారు.

**సాక్షి చదివినా,చూసినా ఆరోగ్యానికి హానికరం**

సాక్షి చదివినా, చూసినా ఆరోగ్యానికి హానికరం. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పారు. ప్రైవేటీకరణ లేదని నేను, మా ఎమ్మెల్యేలందరం నిన్న స్పష్టంచేశాం. విశాఖ ఉక్కును బతికించడం కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. వైసీపీ నాయకులు ఎందుకు కంగారు పడుతున్నారో అర్థం కావడం లేదు. ఇటీవల వరదలు సంభవించిన సమయంలో కష్టకాలంలో ఉన్న ప్రజలకు మేం అండగా నిలబడ్డాం. జగన్ ప్రజాధనంతో 2 బుల్లెట్ ప్రూఫ్ కార్లు కొనుక్కున్నారు కానీ ఏ నాడు జనం ముందుకు వెళ్లలేదు. ఎవరు అసలైన ప్రజానాయకులో రాష్ట్రప్రజలకు అర్థమైంది.

**రెడ్ బుక్ పని ఇప్పటికే ప్రారంభమైంది**

ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి శిక్ష తప్పదని నేను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నా. ఆ ప్రకారం ఇప్పటికే రెడ్ బుక్ అమలు ప్రారంభమైంది. చట్టాన్ని అతిక్రమించి తప్పు చేసిన వారిని వదిలేది లేదు. ఇందులో భాగంగా ఐపీఎస్ లు కూడా సస్పెండ్ అయ్యారు. రైట్ ప్లేస్ లో రైట్ పర్సన్ ఉండాలన్నదే మా ప్రభుత్వ అభిమతం.

# ధర్మవరంలో మళ్లీ ఫ్యాక్షన్

అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా అంటేనే ఫ్యాషన్ కు పెట్టింది పేరు. గత రెండు దశాబ్దాల క్రితం అనంతపురం జిల్లాలోని కొన్ని గ్రామాలలో ఫ్యాక్షన్ గొడవలు తారాస్థాయిలో ఉండేవి. ప్రధానంగా ధర్మవరం పెనుగొండ రాప్తాడు తాడిపత్రి నియోజకవర్గాల్లో ఈ ఫ్యాక్షన్ అధికంగా కనిపించింది. రాను రాను ఈ ఫ్యాక్షన్ కాస్త రాజకీయంగా మలుపు తిరగడం జరిగాయి. ఫ్యాక్షన్ నేతలు అందరూ కూడా వారికి నచ్చిన పార్టీలో చేరి పార్టీ జెండాను చేతపట్టి ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు. అయినప్పటికీ ఫ్యాషన్ మూలాలు ఉన్న నేతలు దాని నుంచి బయటపడలేక పోయారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఫ్యాక్షన్ నేతలదే ఆధిపత్యం చెలాయించేవారు. ఇలా ఫ్యాక్షన్ కత్తికి బలైన బడా నేతలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలామంది ఉన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ ఫ్యాక్షన్ కు సంబంధించి కక్షలు కార్పోణ్యాలతో రగిలిపోతూనే ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు జిల్లాలోని పరిస్థితి ఏ విధంగా ఉందో. ఫ్యాక్షన్ నేపథ్యమున్న ధర్మవరం నియోజకవర్గం ప్రత్యేకమైన స్థానం ఉంది. ధర్మవరం చాలా సెన్సిటివ్ ఏరియా ఇక్కడ పనిచేయాలంటే పోలీసులకు కూడా కత్తి మీద స్వాముల ఉంటుంది ఎప్పుడు ఎక్కడ ఏ ఫ్యాక్షన్ గొడవ జరుగుతుందో తెలియని పరిస్థితి. అలాంటి నియోజకవర్గంలో నిన్నటి రోజు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తన అనుచరుడిని సబ్ జైల్లో పలకరించేందుకు వెళ్లిన సమయంలో జైలు బయట చిన్న వివాదం చోటు చేసుకుంది. బిజెపి నేతలు, వెంకటరామిరెడ్డి డ్రైవర్ మధ్య జరిగిన ఈ గొడవ కాస్త ఉద్రిక్త పరిస్థితులకు తీసింది. దీనిపైన స్పందించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డి వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనంగా మారాయి.గత ఐదు సంవత్సరాలలో ఒక్క ఫ్యాక్షన్ మర్డర్ కానీ ధర్మవరంలో జరగకుండా చూశానని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతలు దెబ్బతినకుండా ధర్మవరం నియోజకవర్గంలోని ప్రజలను తన కార్యకర్తలను అనునిత్యం చూసుకున్నానని వెల్లడించారు. కానీ మా కార్యకర్తలను అలా సైలెంట్ గా ఉండమని చెప్పి నేను తప్పు చేశానని అందుకుగాను కార్యకర్తలు నన్ను క్షమించాలని కేతరెడ్డి వెంకటరామిరెడ్డి వేడుకున్నారు. మనం అధికారంలో ఉన్నప్పుడు వారందరినీ నిలువరించి ఉంటే ఈ రోజు మనకు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశాడు. ధర్మవరం నియోజకవర్గంలో కొత్త రాజకీయ పోకడలకు దారితీస్తుందని ఇది సరైనది కాదన్నారు. 2004 ముందు వరకు ఫ్యాక్షన్ గొడవలతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని బిక్కు బిక్కు మంటూ ఉండే ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఫ్యాక్షన్ లేకుండా చేశారని గుర్తు చేశారు. అనంతరం మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మరొకసారి ఫ్యాక్షన్ వైపు తీసుకెళు న్నారని వెల్లడించారు. పది రూపాయలకు కూడా మర్డర్ చేసిన వ్యక్తులు ఇక్కడ ఉన్నారు.లెక్కలు నాకు తెలుసు అందరి లెక్కలు నేను సరి చేస్తా అని గట్టిగా విమర్శించారు. సబ్ జైలు పోలీస్ స్టేషన్ వంద అడుగుల దూరం కూడా లేనప్పటికీ రెండు గంటల పాటు పోలీసులు కూడా అటువైపు రాలేదని విమర్శించారు. ధర్మవరం నుంచి ఫ్యాక్షన్ భూతాన్ని తరిమికొట్టేందుకు 18 సంవత్సరాల టైం పట్టిందని మరి ప్రస్తుతం అదే విధంగా ఫ్యాక్షన్ ప్రేరేపించే విధంగా గొడవలు జరుగుతున్నాయని వీటిని సహించే ప్రసక్తే లేదని కేతరెడ్డి వెంకట్రామిరెడ్డి హెచ్చరించారు

# జగన్‌కు దూరంగా ధర్మాన...

**శ్రీకాకుళం :** రాజకీయ యవనికపై అతడో అధ్యాయం. జిల్లా రాజకీయాలను ఔపోషన పట్టిన కురువృద్ధుడు. ఒకరకంగా చెప్పాలంటే.. నడుస్తున్న రాజకీయ లైబ్రరీ. అత్యంత పటిష్టమైన వ్యూహాలు, అద్భుతమైన ప్రణాళికలు రచించగల సమర్థుడు. దివంగత వైఎస్ఆర్ హయాంలో శ్రీకాకుళంతో పాటు ఉత్తరాంధ్ర రాజకీయాలు అతని చుట్టూ తిరిగేవి. టీడీపీకి కంచుకోటలాంటి శ్రీకాకుళం జిల్లాలో..కాంగ్రెస్ ప్రభంజనం సాగింది అంటే.. అది ధర్మాన వ్యూహరచన, సోషల్ ఇంజినీరింగ్ వల్లే. ప్రస్తుత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు.రామా రావు, దివంగత మాజీ ఎమ్మెల్యే జుత్తు. జగన్నాయకులు వంటి బలహీనవర్గాలకు చెందిన నాయకులు.. ఎమ్మెల్యే టిక్కెట్లు సాధించటం వెనుక ఆయన కృషి ఎంతో ఉంది. 2009లో పది సీట్లకు గాను.. తొమ్మిది సీట్లు గెలుచుకుని..కాంగ్రెస్ సత్తా చాటింది. కానీ కాలం గిర్రున తిరిగింది. వైఎస్ఆర్ దివికేగారు. తదనంతర పరిస్థితుల నేపథ్యంలో ప్రసాదరావు.. జగన్తో కలిసి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. వాస్తవానికి అప్పుడే ఆయన పతనం ప్రారంభమైంది. కానీ అలా నెట్టుకొచ్చారు. ‘జగన్ చెబితే వినడు.. సరైన వ్యూహరచన చేయడు..ప్రజలు వ్యతిరేకిస్తున్నారు’ అంటూ..పలు సందర్భాల్లో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తరువాత వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారు. వైసీపీ కార్యక్రమాలకు, జగన్ సమావేశాలకు డుమ్మాకొట్టేస్తు న్నారు. తనకు అత్యంత ఇష్టమైన..వైఎస్ఆర్ జయంతి, వర్ధంతులకు కూడా ఆయన హాజరుకాకపోవడం వెనుక ఏదో నిగూడార్థం దాగుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ప్రస్తుతం ప్రసాదరావు తన కుమారుడు, రాజకీయ వారసుడు రామ్మనోహన్ నాయుడి కోసం అలోచిస్తున్నారని సమాచారం. వైసీపీలో రాజకీయ భవిష్యత్తు శూన్యమని ఓ నిర్ణయానికి వచ్చినట్టు భోగట్టా. అందుకే తాడేపల్లిలో జగన్ నిర్వహించిన జిల్లా స్థాయి రివ్యూ సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో అందరి దృష్టీ ప్రసాదరావుపైనే పడింది. ఎందుకు హాజరుకాలేదన్న అంశంపై పెద్దఎత్తున చర్చ నడిచింది. అత్యంత విశ్వసనీయవర్గాలసమాచారం ప్రకారం..ఆయన రాజకీయ వైరాగ్యంలో ఉన్నారని.. రాజకీయంగా ఎటు వైపు అడుగులు వేయాలని సమాలోచనలు చేస్తున్నారని తెలుస్తోంది. ప్రసాదరావు ఆలోచనలు అన్నీ కుమారుడు, రాజకీయ వారసుడు ధర్మాన రామమనోహర్ నాయుడు మీదనే ఉన్నాయని ఆయన మనసెరిగిన వారు చెబుతున్నారు.

## నా ఇంటిపైకి పవన్ కల్యాణ్ ఒక ప్లాన్ ప్రకారం కార్యకర్తలను పంపారు... నేను భయపడను

**పేర్ని నాని ఇంటి వద్ద జనసైనికుల ఆందోళన**

**ఉడుత ఊపులకు భయపడనన్న పేర్ని నాని**

**హిందువులను పవన్ రెచ్చగొడుతున్నారని మండిపాటు**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నేత పేర్నినాని చేసిన వ్యాఖ్యలపై జనసైనికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేర్ని నాని ఇంటి ముందు ఆందోళన చేపట్టి... ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నేపథ్యంలో అక్కడకు చేరుకున్న పోలీసులు కొందరు జనసేన నేతలను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారిని అక్కడి నుంచి పంపిం చేశారు. ఈ నేపథ్యంలో పేర్ని నాని మాట్లాడుతూ... ఉడుత ఊపులకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. సినిమా హీరోగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన పవన్... నోటికొచ్చినట్టు, ఒక సిద్ధాంతం అనేది కూడా లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. హిందువులను రెచ్చగొడుతున్నారని... బాధ్యతాయుతమైన డిప్యూటీ సీఎం పదవిలో ఉండి అలా చేయడం సిగ్గుచేటని అన్నారు. నిన్న మధ్యాహ్నం తాను పవన్ ను ప్రశ్నించానని... అందుకే ఒక ప్లాన్ ప్రకారం జనసేన కార్యకర్తలను ఈరోజు తన ఇంటిపైకి పవన్ పంపించారని దుయ్యబట్టారు. మా ఇంటికి మీ ఇల్లు ఎంత దూరమో... మీ ఇంటికి కూడా మా ఇల్లు అంతే దూరమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

## విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులు



**అమరావతి :** దసరా ఉత్సవాలు సమీపిస్తుండడంతో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. అక్టోబర్ 3 నుంచి 12 వ తేదీవరకు జరగనున్న శరన్నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు విజయవాడకు వచ్చే రాజమహేంద్రవరం, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై కు ప్రత్యేక బస్సులను నడపనుంది. ముఖ్యంగా హైదరాబాద్‌లో నివాసించే ఆంధ్రవాసులు దసరా సెలవులకు స్వస్థలాలకు వెళ్లనున్నందున విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 353 బస్సులను నడపాలని నిశ్చయించింది . రాజమహేంద్రవరానికి 241, విశాఖపట్నంకు 90, బెంగళూరుకు 14, చెన్నైకు 22, ఇతర ప్రాంతాలకు 244 బస్సులను నడుపనున్నారు. అక్టోబర్ 15వ తేదీ వరకు 13 రోజుల పాటు బస్సులను నడుపనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## తిరుపతిలో పోలీస్ యాక్ట్!

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వార్తలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో బుధవారం వైసీపీ కీలక ప్రకటన చేసింది. తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశారని ఆరోపించింది. చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో సెప్టెంబరు 28న పూజల్లో పాల్గొనాలని వైసీపీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలోనే శనివారం నాడు వైఎస్ జగన్ తిరుమల దర్శనానికి వెళ్తారని ప్రకటించింది. ఇది కాస్త మరో వివాదానికి దారి తీసింది. జగన్ క్రైస్తవుడు అని.. అన్యమతస్థుడు కాబట్టి డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే తిరుమలలోకి అడుగుపెట్టాలని కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తిరుపతిలో ఆంక్షలు విధించడం గమనార్హం.

## నీలాంటి వాళ్లకు టీడీపీలో స్థానం లేదు

-మొదటిపేజీ తరువాయి

దోపిడీ చేసే దుర్మార్గపు బుద్ధి, ఆర్థిక నేరాలకు సలహాలు ఇచ్చే దరిద్రపు బుద్ధి మాకు, మా పార్టీ వాళ్ళకు లేవు అంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు. “పంచభూతాలను కూడా కబ్జా చేసే పరమ నికృష్ట మనిషివి... వేరే వాళ్ళ గురించి నువ్వు మాట్లాడే సంస్కారాన్ని బట్టి నీకు చాలా తీవ్రమైన మానసిక సమస్య ఉందని అర్థమవుతోంది... కర్మ నీ దూల తీర్చే సమయం వచ్చింది... సుదీర్ఘకాలం జైలు జీవితానికి సిద్ధంగా ఉండు” అని పేర్కొన్నారు. భగవంతుడు తమకు ప్రజలకు సేవ చేసే బుద్ధి ఇచ్చాడని అచ్చెన్న వివరించారు. చేసిన పాపాలకు శిక్ష తప్పదని గ్రహించి వైసీపీ నుంచి టీడీపీలోకి వద్దామని నీవు విశ్వప్రయత్నాలు చేశావంటూ ఎద్దేవా చేశారు. నీలాంటి నేరగాళ్లకు, ఆర్థిక ఉన్మాదులకు టీడీపీలో స్థానం లేదని తేల్చడంతో దిక్కు తోచక పిచ్చి వాగుడు వాగుతున్నావు అని దుయ్యబట్టారు. నువ్వు, నీ నాయకుడు జగన్ ఎన్ని వేషాలు వేసినా... మీ పాపం పండింది, చేసిన ప్రతి తప్పుకు శిక్ష అనుభవించాల్సిందే అని స్పష్టం చేశారు.

## మద్యం షాపులన్నీ రద్దు



-మొదటిపేజీ తరువాయి

మద్యం రిటైల్ వ్యాపారం మొత్తం ప్రైవేట్?కే అప్పగించను న్నారు. ప్రస్తుతానికి అసెంబ్లీ సమావేశాలు లేనందున ఆర్డినెన్స్ ద్వారా మద్యం షాపులను జారీ చేసింది. ఏపీ వ్యాప్తంగా 3396 వైన్ షాప్స్ ఏర్పాటు చేయను న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికులకు పది శాతం దుకాణాలు కేటాయిం చనున్నారు. మరో 396 దుకాణాలను అదనంగా నోటిఫై చేయనున్నారు

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జనసేన ఆశయాలు నచ్చాయి



## అందుకే జనసేన పార్టీలో చేరుతున్నా

## రవిశంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)**

జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదర్శాలు, ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త రవిశంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ అన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఎటువంటి షరతులు లేకుండా స్వచ్ఛందంగా పార్టీలో చేరి పని చేసేందుకు సిద్ధపడే పార్టీలో చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కూటమి నాయకులైన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఇతర పెద్దలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. జనసేనపార్టీలో చేరుతున్న సందర్భంగా ఒంగోలు టీవీఎస్ షో రూమ్ నుండి రవి ప్రియ మాల్ మీదగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభం ముందు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి అభిమానులు రామకృష్ణ నేతృత్వంలో క్రేన్‌తో భారీ గజమాల వేశారు. పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు జనసేన పార్టీ నాయకులు ఆయనను కలిసి (తరువాయి 4లో...)



# అక్రమ తవ్వకాలకు అడ్డేలేదు

## కరకట్టలు, రైల్వే లైన్ మార్జిన్ లు ధ్వంసం

## అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా

## పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

## కలెక్టర్, సీఎంలకు ఫిర్యాదులు



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, సెప్టెంబర్ 26)**

మండలంలోని పందిళ్లపల్లి, రామన్నపేట, వేటపాలెం పంచాయితీల పరిధిలో విజయవాడ-చెన్నై రైల్వే లైన్ హద్దులు, మార్జిన్స్ లలో అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమ ఇసుక తవ్వకాల వలన వేటపాలెం రైల్వే బ్రిడ్జి ప్రక్కన స్ట్రయిట్ కట్ కరకట్ట పూర్తిగా నేలమట్టమైంది. ఈ వ్యవహారం మొత్తం స్థానిక రెవెన్యూ, పోలీస్, పంచాయితీరాజ్, రైల్వే, విద్యుత్, మైనింగ్ అధికారుల సహకారంతో జరుగుతున్నది. ఇంత జరుగుతున్నా స్థానిక వీఆర్వోలు సంబంధిత ఆధికారుల దృష్టికి తీసుకువెళ్ళి చట్టపరమైన చర్యలు చేపట్టి అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అధికార విధులను దుర్వినియోగం చేస్తున్నారు. పందిళ్ళపల్లి గ్రామ పరిధిలో జాతీయ రహదారి 216 మీద ఉన్నఫారెస్ట్ డిపార్ట్మెంట్ చెక్ పోస్ట్ కు సమీపంలో విజయవాడ-చెన్నై రైల్వే లైన్ కు పడమర హద్దు, మార్జిన్ లలో అడ్డగోలుగా ఇసుక అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయి. (తరువాయి 4లో...)

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 26)**

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర సాంఘీక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఒంగోలులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన బధిరుల సంకేత భాషా దినోత్సవ వేడుకలు, జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిన హెలెన్



కెల్లర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడంతో పాటు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 50 మంది విభిన్న ప్రతిభావంతులకు

4

# పెన్షన్ రూ.1000 పెంచేందుకు జగన్‌కు ఐదేళ్ళు పట్టింది

అదే రూ.1000 ని చంద్రబాబు అధికారంలోకి రాగానే పెంచారు

వంద రోజుల్లోనే మెగా డీఎస్సీ ప్రకటించాం

లాండ్ టైటిలింగ్ యాక్ట్ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాం

దీపావళి నుంచి దీపం పథకం అమలుకు సన్నాహాలు

నవంబర్ లోపు అర్హులు అందరికీ పింఛన్లు

ఇది మంచి ప్రభుత్వంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్

4



# జనసేనలోకి బాలినేని, కంది రవిశంకర్ పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక

పదవులు వద్దు, పార్టీ కోసం పని చేస్తామన్న నేతలు

నేతలకు పలువురు శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 26)**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్‌లతో పాటుగా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలు జనసేన పార్టీలోకి గురువారం చేరారు. మంగళగిరిలోని కేంద్ర జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బాలినేని ఎటువంటి ఆర్భాటం లేకుండా పార్టీలోకి చేరగా, ఐదు సార్లు ఎమ్మెల్యేగా, (తరువాయి 4లో...)

4

# దీనస్థితిలో వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల పాఠశాల విద్యార్థులు



- కనీస అవసరాలకు నోచుకోని పాఠశాల - 160 మంది విద్యార్థులకు ఒకే మూత్రశాల

బహిర్భూమికి ఇంటికి వెళ్లాల్సిందే

సుంకేసుల జడ్పీ హైస్కూల్‌లో దయనీయ పరిస్థితి

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 26)**

ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే వారే కరవయ్యారు. పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో 330 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో బాలికలు 160 మంది బాలురు 170 మంది విద్యనభ్యసిస్తున్నారు. సుంకేసుల గ్రామం శ్రీ పుల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామం కావడంతో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోయారు. పాఠశాలలో కనీసం (తరువాయి 5లో...)

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ







ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి కింద కోటి 46 లక్షల 50 వేల రూపాయల విలువ చెక్కులను మంత్రి అందచేసారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ బధిరుల సంకేత భాషా దినోత్సవ వేడుకలను బధిరుల ఆశ్రమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, వారి భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి జీవనప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క విభిన్న ప్రతిభావంతులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గత 40 సంవత్సరాల క్రితమే బధిరుల కోసం దూరదర్సన్ లో ప్రత్యేకంగా వార్తలు ప్రసారం అయ్యేవని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. విభిన్న ప్రతిభావంతులను క్రీడల్లో ప్రోత్సహించేలా, వారి ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో విభిన్నప్రతిభావంతుల కోసం విశాఖపట్నంలో 200 కోట్ల రూపాయలతో 30 ఎకరాల్లో జాతీయ విభిన్న ప్రతిభావంతుల క్రీడల ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. బధిరులకు 10వ తరగతి వరకు చదువుకోవడానికి ఒంగోలు లో బధిరుల పాఠశాల వుందని, అలాగే ఇంటర్మీడియట్ చదువుకోవడానికి బాపట్లలో జూనియర్ కళాశాల వుందని, బధిరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన కాళ్ళపై తాను నిలబడి జీవించేలా ప్రతిఒక్కరు చదువుకోవాలని ఈ సందర్భంగా మంత్రి, బధిరులను కోరారు. బధిరుల విద్యార్థులు ఎక్కువగా వుంటే అందుకనుగుణంగా అధ్యాపకులను నియమించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రతి సోమవారం మీ కోసం కార్యక్రమంలో బధిరుల సమస్యలు అధికారుల దృష్టికి సులువుగా తీసుకెళ్ళడానికి కలెక్టరేట్‌లోనూ, ఎస్పీ కార్యాలయంలో ఒక అనువాదకులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ పద్ధతి రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. 50 మంది విభిన్న ప్రతిభావంతులకు ఒక కోటి 46 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను అందచేయడం జరిగిందని, అందులో ప్రభుత్వ వాటాగా ఒక కోటి 39 లక్షల 30 వేల రూపాయలు కాగా, లబ్దిదారుల వాటాగా 7 లక్షల 20 వేల రూపాయలని మంత్రి వివరించారు. రాష్ట్రంలో మూగ వారి కోసం టచ్ ఫోన్లు, అంధత్వం కలిగిన వారి కోసం సెన్సార్ స్టిక్ లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాఠశాలల్లో చదువుకొంటున్న బధిరులకు సంబంధించిన పెన్షన్ ను నేరుగా వారి బ్యాంకు ఖాతాలకే జమచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం, మద్దిరాల పాడు గ్రామంలో పర్యటించి నప్పుడు కల్లు గీత కార్మికుడు అల్లుదాసు శ్రీను పక్కా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నానని ముఖ్యమంత్రి గారికి చెప్పుకుంటే కేవలం 5 రోజుల్లోనే ఇంటి నివేశన స్థల పట్టాను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. అలాగే నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతులు సురేష్ నాకు వీల్ చైర్ కావాలని ముఖ్యమంత్రిని కోరితే కేవలం 5 రోజుల్లోనే 95 వేల రూపాయల విలువ గల ఎలక్ట్రికల్ మూడు చక్రాల వాహనాన్ని ఈ రోజు అందచేయడం రాష్ట్రం ప్రభుత్వానికి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం పట్ల వున్న శ్రద్ధ, నిబద్ధతకు నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ బధిరుల సంకేత భాషా దినోత్సవ వేడుకల సందర్భంగా బధిరులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 50 మంది విభిన్న ప్రతిభావంతులకు ఒక కోటి 46 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని సమాజంలో మేము ఎవరికీ తీసిపోము అని నిరూపిస్తూ జీవితంలో ముందుకు పోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా లబ్దిదారులకు సూచించారు. అలాగే విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి హామీని అమలు చేసి 5 రోజుల్లో తన కష్టం తీర్చిన ముఖ్యమంత్రి, మంత్రి, అధికారులకు సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, సాంఘిక సంక్షేమశాఖ డిడి లక్ష్మా నాయక్, చీమకుర్తి బధిరుల పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి, బధిరుల జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర, ఒంగోలు బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఎన్.హెచ్.ఎఫ్.డి.సి లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ రూ.1000 పెంచేందుకు జగన్‌కు ఐదేళ్ళు పట్టింది






(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, సెప్టెంబర్ 26)

చీమకుర్తి: నవంబర్ లోపు అర్హులందరికీ పింఛన్ అందించే దిశగా చంద్రబాబు నాయుడు సమాలోచనలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి రూ. 1,000 పింఛన్ పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు రూ. 1,000 పెంచి స్వయంగా పంపిణీ చేశారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని మంత్రి పేర్కొన్నారు. దీపావళి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా దీపం పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింది మహిళలకు మూడు గ్యాస్ సిలీండర్లు ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి మండలంలోని ఆర్ఎల్ పురం పంచాయతీలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్. విజయ్ కుమార్ పర్యటించారు. ఆర్ఎల్ పురంలోని కొత్తగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ ను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చీమకుర్తి పరిసర ప్రాంతాల్లో ఇండస్ట్రీ లో విద్యుత్ కొరత సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సైతం నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. వంద రోజుల్లో ఏం చేశామని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు... వంద రోజుల్లో నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ వంద రోజుల్లోనే రైతుల మెడకు ఉరి దాడులా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామని పేర్కొన్నారు. పింఛన్ ను వెయ్యి రూపాయిలు పెంచామని చెప్పారు. దీనితో పాటు అనుకోకుండా ముంచెత్తిన వరదలను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనకలిగామని వివరించారు. గత ప్రభుత్వం నిర్వాకం కారణంగానే వరదలు ముంచెత్తినట్లు మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో ఏ ప్రాజెక్టుకు సరిపడా నిధులు కేటాయించిన దాఖలాలు లేవని తెలిపారు. స్థానికంగా ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టును మెయింటెనెన్స్ పనులు చేయకవడం కారణంగానే గేట్లు కొట్టుకుపోయాయని మండిపడ్డారు. మనం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గుండ్లకమ్మకు నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.

# అక్రమ తవ్వకాలకు అడ్డేలేదు

రైల్వే మార్జిన్ లలో ఇసుక అక్రమ తవ్వకాల సమయంలో రైల్వే యంత్ర సామగ్రి సైతం తవ్వి పడేసిన దృశ్యాలు అక్రమ ఇసుక త్రవ్వకాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో స్పష్టం అవుతుంది. ఈప్రాంతంలో అడ్డగోలుగా జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలకు వినియోగిస్తున్న వాహనాల రాకపోకల ఆనవాళ్ళు గమనిస్తే ఇసుక అక్రమ రవాణా తీవ్రత ఈవిధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. సుఖ అక్రమ రవాణా దారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి గెట్ లను సైతం ఏర్పాటు చేసుకున్నారంటే ప్రభుత్వ యంత్రాంగం పనితీరు ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.రామన్నపేట పంచాయతీ లెప్రసీ కాలనీ ప్రక్కన జరిగిన అక్రమ తవ్వకాల ఆనవాళ్లు, అక్రమ ఇసుక రవాణా విషయంలో విద్యుత్, రైల్వే, పంచాయితీరాజ్, పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల చిత్తశుద్ధి ఏ పాటిదో స్పష్టంగా తెలుస్తుంది. విద్యుత్ స్తంభాలు చుట్టూ ఇసుక తవ్వకాలు జరగటం వలన ద్వితీయ స్తంభాలు ఒరిగిపోయినా విద్యుత్ శాఖ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. వేటపాలెం రైల్వే బ్రిడ్జి ప్రక్కన కనక నాగవరపమ్మ దేవస్థానానికి వెళ్ళు డొంకదారి లో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు కనీసం కన్నెత్తి చూసిన దాఖలాలు చూసిన దాఖలాలు లేవు. రైల్వే బ్రిడ్జి వద్ద వేటపాలెం స్ట్రెట్ కట్ కరకట్ట మీద జరిగిన అక్రమ ఇసుక, మట్టి తవ్వకాల వలన కరకట్టలు పూర్తిగా నేలమట్టం అయినాయి. చీరాల నియోజకవర్గంలో కరకట్టల పరిరక్షణ విషయంలో డ్రైనేజీ శాఖ చిత్తశుద్ధి ఏపాటిదో స్పష్టం అవుతోంది.




### బాధ్యులెవరు?

ఈ అడ్డగోలు అక్రమ ఇసుక త్రవ్వకాల వలన భవిష్యత్ లో రైలు ప్రమాదాలు జరిగి తీవ్ర ప్రాణ నష్టం జరిగే ఏ ప్రభుత్వ శాఖ బాధ్యత వహిస్తుంది. మానవ వనరులు ధ్వంసం అవుతున్న ఈవ్యవహారం ప్రభుత్వానికి తలవంపులకు గురిచేస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల స్థానికులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కలెక్టర్, సీఎంలకు ఫిర్యాదులు

పందిళ్ళపల్లి నుంచి వేటపాలెం రైల్వే స్టేషన్ మధ్య రైల్వే ట్రాక్ వెంబడి ఇసుక అక్రమ త్రవ్వకాలు అడ్డగోలుగా నిరంతరాయంగా జరుగుతున్నాయనీ, రెవెన్యూ, పంచాయితీ రాజ్, డ్రైనేజీ, విద్యుత్, రైల్వే, మైనింగ్, పోలీసు శాఖల అధికారుల నిర్లక్ష్యం వ్యవహరి స్తున్నారంటూ స్థానిక జర్నలిస్టు యన్. నాగార్జున రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా బాపట్ల జిల్లా కలెక్టర్, ఈ-మెయిల్ ద్వారా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఇరిగేషన్ శాఖ మంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆర్డిఓలకు ఫిర్యాదు చేస్తూ సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సంయుక్తంగా తనిఖీలు చేసి బాధ్యులపై క్రిమినల్ చర్యలతో పాటు, జరిగిన తవ్వకాలను అంచనాలు వేసి రికవరీ చేసి, నిర్లక్ష్యంగా వ్యవరింపించిన అధికారులపై ముఖ్యంగా స్థానిక వీఆర్వోల పై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవలసినదిగా, తక్షణమే ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకునేవిధంగా తగు చర్యలు చేపట్టి వనరులను కాపాడవలసినదిగా ఫిర్యాదు చేసినట్లు జర్నలిస్ట్ నాగార్జునరెడ్డి తెలిపారు.

## జనసేన ఆశయాలు నచ్చాయి






శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరుతున్న సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జనసేన లీగల్ అడ్వైజర్ సుంకర సాయిబాబా, జనసేన నాయకులు గణపతి రాంబాబు, మాల్యాద్రి, కేవెల్ నరసింహారావు, భాస్కరరావు, కంది చంద్రశేఖర్, కంది రవి శంకర్ తనయులు యువ పారిశ్రామికవేత్తలు కంది విష్ణు మోహన్ కంది, సాయినాథ్, సుహారి ఫౌండేషన్ సురేష్, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## హమాలీల సంక్షేమానికి సమగ్ర చట్టం తీసుకురావాలి

సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం రమేష్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 26)

హమాలీల సంక్షేమానికి సమగ్ర చట్టం తీసుకురావాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం పొదిలి సివిల్ సప్లై గొడౌన్ వద్ద హమాలీలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రమేష్ మాట్లాడుతూ హమాలీల సంక్షేమానికి సమగ్ర చట్టం తీసుకురావడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రమాధాల బారీన పడి కుటుంబాలు బజారున పడుతున్నా ఆదుకోనే స్థితి లేదన్నారు. 50 సంవత్సరాలకే పనులు చేయలేని స్థితిలోకి నెట్టబడుతున్న ముఠా కార్మికులందరికి పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. పొదిలి సివిల్ సప్లై స్టాక్ పాయింటును దొనకొండ నుండి విడగొట్టి ప్రత్యేక స్టాక్ పాయింట్‌గా కొనసాగించటం ద్వారా హమాలీల ఉపాధికి భద్రత కల్పించాలన్నారు. 2024 జనవరి నుండి నూతన వేతన రేట్లు అమలు జరిగేలా హమాలీలతో వెంటనే వేతన ఒప్పందం చేసుకోవాలన్నారు. 60సంవత్సరాలు నిండి పనిలో ఆపివేసిన సివిల్ సప్లై హమాలీల పి.యఫ్.ను 30నెలలుగా చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ ధర్నాలో సివిల్ సప్లై హమాలీల పొదిలి నాయకులు కె.శేషయ్య, కె.ప్రసాద్, వెంకటయ్య, శ్రీను,నరేంద్ర, నరసయ్యలు పాల్గొన్నారు.

# జనసేనలోకి బాలినేని, కంది రవిశంకర్ పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక





రెండుసార్లు రాష్ట్రమంత్రిగా పనిచేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలోకి రావడంతో పార్టీ బలం పుంజుకుంటుందని జిల్లా జనసేన వర్గాలు పేర్కొంటున్నాయి. బాలినేని పై అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ, తన పై విచారణ వేయాలని బాలినేని ఈ పాటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లేఖ రాసిన విషయం పాఠకులకు విధితమే. దీంతో ఎక్కువ విమర్శలకు తావు లేకుండా బాలినేని జనసేనకి చేరారు. ఇప్పటివరకు ప్రత్యక్ష రాజకీయాలలో ఎటువంటి చురుకైన పాత్ర లేని కంది రవిశంకర్ జనసేన పార్టీలోకి చేరేందుకు నిర్ణయించుకున్నప్పటి నుండి జిల్లా రాజకీయాలలో ప్రముఖంగా నిలిచేందుకు మమ్మర ప్రయత్నాలు చేశారు. ఒంగోలు నగరంలో రవి ప్రియ మాల్, టీవీఎస్ షో రూమ్, నాగులప్పలపాడు మండలంలోని చదలవాడ వద్ద శాతూరు వాటిక విల్లాస్ నిర్మాణం వ్యాపారం ఉంది. బాలినేని, కందిరవి శంకర్ రాకతో జిల్లాలోని జనసేనపార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. రవిశంకర్ పార్టీలోకి చేరకముందే జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. అటు కూటమిలో కీలకమైన టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో కూడా కలిసి పని చేస్తానని ఆయన ప్రకటించారు. జనసేనలోని చాలా మంది నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ఫోన్ చేసి తన పార్టీ చేరిక కార్యక్రమంలోకి ప్రతి ఒక్కరు వచ్చి జయప్రదం చేయాలని కోరారు. రవిశంకర్ ఆహ్వానాన్ని ప్రతి ఒక్కరు ఆనందంగా స్వీకరించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ డబ్ల్యూ ఈఈగా ఎం సురేష్ బాబు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 26)



ఆర్ డబ్ల్యూ ఈఈగా ఎం.సురేష్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇప్పటివరకు ఈఈగా బాధ్యతలు నిర్వహించిన కె.మురళీధర్‌రావు అనంతపురంకు బదిలీ అయ్యారు. అమలాపురంలో ఇ ఇ గా బాధ్యతలు చేపట్టిన ఏం సురేష్ బాబు ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈఈగా బాధ్యతలు చేపట్టిన ఎం.సురేష్ బాబును సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీగిరిలో యూపీఐ మిషన్ ద్వారా ఆర్జిత సేవా రుసుముల చెల్లింపునకు శ్రీకారం

### శ్రీగిరి ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం యూ పీ ఐ మిషన్ ద్వారా ఆర్జిత సేవల రుసుం చెల్లింపు విధానానికి శ్రీకారం చుట్టినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు వెల్లడించారు. గురువారం శ్రీగిరి ఆలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో యూ పీ ఐ మిషన్ ద్వారా నగదు చెల్లింపు ప్రక్రియ గురించి వారు భక్తులకు వివరించారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి, ఆలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 3 నుండి 12వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

## మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి మంత్రి గొట్టిపాటి నివాళి

### ప్రభుత్వం తరపున అధికార లాంఛనాలతో నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 26)

నెల్లూరులో మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి మంత్రి గొట్టిపాటి నివాళులర్పించారు. ప్రభుత్వం తరపున అధికార లాంఛనాలకు మంత్రి గొట్టిపాటి హాజరయ్యారు. పార్వతమ్మ ఎంపీ, ఎమ్మెల్యేగా విశేష సేవలందించారు. ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉంది. ప్రకాశం జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబానికి కీలక పాత్ర అన్నారు. అనంతరం మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, మాగుంట రాఘవరెడ్డి పరామర్శించారు. ఆయనతోపాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి. ఎన్ విజయ్ కుమార్, దర్శి టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ మంత్రి పనపాక లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## మహిళల ఆర్థిక స్వాలంబనకు కృషి

### ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 26)

మహిళల ఆర్థిక స్వాలంబనకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కృషి చేస్తూ వస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపం నందు సంక్షోభంలోనూ సంక్షేమం 100 రోజులలో అభివృద్ధికి రెక్కలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక పెన్షన్లను రూపొందించింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆ మహనీయుడి చూపిన మార్గంలోనే సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారంతోపాటు సామాజిక పెన్షన్లను తెలుగుదేశం పార్టీ హయాంలోనే పెంచిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. గత పాలకులు రాష్ట్రంలో ఎన్నో సంక్షోభాలు సృష్టించాలని ఆ సంక్షోభంలో ప్రజలు కొట్టుమిట్టాడుతూ అల్లాడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. గత పాలకుల హయంలో రాష్ట్రంలోని రహదారులు గోతులు మయంగా మారాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల మరమ్మతులకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభద్రతాభావంలో మునిగిపోయారని తమకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించేందుకు సైతం జంకిపోయారంటే గత పాలకులు ఏ స్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు అర్థం చేసుకోవాలన్నారు. ఎన్డీఏ కూడా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్వేచ్ఛ వాతావరణం కల్పించామన్నారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలు బానిస సంకెళ్ల నుండి విముక్తి కొరకు ఉవ్వెత్తున పోరాటాలు చేసి మంచి మెజారిటీతో గెలుపొందించి తనపై బాధ్యత పెట్టారని అన్నారు ప్రజలు ఇచ్చిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరించి వారి గౌరవానికి భంగం వాటిల్లకుండా వారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.

## దీనస్థితిలో వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల పాఠశాల విద్యార్థులు







వసతులలో లేక పిల్లలు ముఖ్యంగా బాలికలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముంపు గ్రామం కావడంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, మరియు అదనపు తరగతి గదులు, అదేవిధంగా మరుగుదొడ్లు వాటర్ ట్యాంకులు అనేక అభివృద్ధి పథకాలు విద్యార్థులకు అందటం లేదని అన్నారు. ఇక్కడ ఉపాధ్యాయ కొరత కూడా చాలా తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.గత 15 సంవత్సరాల నుంచి అధికారులను విద్యార్థులకు అందించవలసిన కనీసపు అవసరాల గురించి పట్టించుకోవటం లేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామం నీటి మునగలో ఉన్నందున ప్రభుత్వం తరఫునుంచి ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలు కాదని ఉన్నత అధికారులు తెలిపారు. ఉపాధ్యాయులు వేలకు స్కూలుకు రావడానికి బస్సు సౌకర్యం కూడా లేదని తెలిపారు.

**సొంత నిధులతో షెడ్లు ఏర్పాటు :** పాఠశాల ఏర్పాటు అయినప్పుడు కనీసం మూడు తరగతి షెడ్లు మాత్రమే ప్రభుత్వం నిర్మించింది. మిగతా తరగతులను బయట వరండాలో కూర్చోబెట్టి విద్యను బోధించేవారు. బయట వరండాలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తమ పిల్లల కోసం సొంత నిధులతో కొంతమేరకు రేకుల షెడ్లు వేయించారు. ఆ రేకుల షెడ్లలో వర్షాకాలం వస్తే మొత్తం కారుతూ పిల్లల పుస్తకాలు బ్యాగులు తడిచి పాడైపోతున్నాయి. విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మధ్యాహ్నం భోజన పథకం కూడా అమలు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. కనీసపు వంటశాల లేక వంట చేసే మహిళలు వర్షంలోనే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. బస్సు సౌకర్యం లేక ఉపాధ్యాయులు స్కూల్ టయానికి రాలేని పరిస్థితి నెలకొన్నది. బదిలీలో ఉపాధ్యాయులు ఈ ముంపు గ్రామం కి రావాలంటే ఎవరు ముందుకు రాని పరిస్థితి

**మరుగుదొడ్లు లేక అనేక అవస్థలు :** పాఠశాలలో మొత్తం విద్యార్థులు 330 మంది ఉన్నప్పటికీ బాలికలు 160 మంది విద్యను విభజిస్తున్నారు. వీరు మరుగుదొడ్లు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో నిర్మించిన రెండు మరుగుదొడ్లు, మూత్రశాలలు శిధిలా వ్యవస్థలో ఉన్నాయి. కొత్త మరదలు నిర్మించడానికి ప్రభుత్వము మరియు గ్రామస్తులు దాతలు ఎవరు ముందుకు రాక నిధులు లేక పాఠశాలలో బాలికలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కూడా అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

## ఇది మాటల ప్రభుత్వం కాదు, ఇది చేతల ప్రభుత్వం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి











(షణ్ముఖ వెలుగు, మార్కాపురం పట్టణం, సెప్టెంబర్ 26)

ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని 31వ వార్డులో రాజ్యలక్ష్మి కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకి మహిళలు రోడ్డు ప్రక్కన నిలబడి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఈ ప్రాంతం ఒకప్పుడు చాలా వెనుకబడి ఉండేదని కానీ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాన్ని కొంతమేర అభివృద్ధి చేయగలిగామని వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాంతంలో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు పూర్తిగా అభివృద్ధి చేస్తామని, ఇంటింటికి పైపులైన్ ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. గత పాలకులు ఈ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఎన్నికల ముందు వాగ్దానం చేసినట్లు మెగా డీఎస్సీతో దాదాపు 16 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని, గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు పీడ కలలా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నా క్యాంటీన్ పునరుద్ధరించామని గుర్తు చేశారు. ఇటీవల విజయవాడలో సంబంధించిన వరదలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎమ్మెల్యే రేయింబవళ్ళు కష్టపడి తిరిగి విజయవాడ నగరాన్ని ఒక గాడిలో పెట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా వేదికపై స్వర్ణాంధ్ర 2047 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, తెలుగుదేశం నాయకులు, వార్డు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)

ఒంగోలు నగరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు జరిగిన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జరుగుతున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నగరంలోని మొదటి శానిటరీ డివిజన్లో గల ఫైర్ స్టేషన్ కూడలి నందు అలాగే నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద గల మలమూత్ర విసర్జన, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుడదని గోడలకు రంగులు వేసి స్వచ్ఛత గురించి ప్రజలను చైతన్య పరచుటకు మంచి సందేశంలో వాటిపైన రాయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలోని ప్రతి ఒక్కరు కూడా శరీర స్వచ్ఛత , మన యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. అలా కానీ ఎడల నగరంలో వ్యర్థాలు మొత్తం పేరుకుపోయి మన పరిసరాలలో దుర్గంధాలు వ్యాప్తి వ్యాప్తి చెంది అనేక రోగాలు కారణం అవుతున్నాయి కనుక ప్రజలందరూ కూడా వారి ఇండ్లలో వచ్చే చెత్తను తడి,పొడి చెత్తలుగా వేరు చేసి వారి ఇండ్లకు వద్దకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సి.మనోహర్ రెడ్డి , శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య , శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## దామచర్ల సత్యని కలిసిన గునుపూడి భాస్కర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబును కలిసిన పట్టణ టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 26)

పామూరు నూతన ఎస్సైగా టీ కిషోర్ బాబుని పామూరు పట్టణ టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, నర్సింగ్ సాంబయ్య బండ్ల నారాయణ, కటకం శివ వారు ఇరువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అండర్ 17 సంవత్సరాల (బాల, బాలికల) యస్.జీ.యఫ్ సెలక్షన్స్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)**

ప్రకాశం జిల్లా (ఉమ్మడి) పరిధిలోని అన్ని మేనేజ్మెంట్ల పాఠశాలలకు చెందిన అండర్ 17 సంవత్సరాల (బాల, బాలికల) ఉమ్మడి జిల్లా స్థాయి యస్.జీ.యఫ్ సెలక్షన్స్ క్రింది తెలియజేయబడిన గేమ్స్ 29:09:2024 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించబడుతుందని ప్రకాశం జిల్లా పాఠశాల క్రీడా సమైక్య కార్యదర్శి కే .వనజ, పి. డి ప్రకటనలో తెలిపారు. పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ భారత జాతీయ వ్యాయామ కళాశాల సివిఎస్ఆర్ శర్మ కాలేజ్ ఎదురుగా ఒంగోలు నందు షూటింగ్, నెక్స్ట్ జన్ ఇంటర్నేషనల్ స్కూల్, కొప్పోలు, ఒంగోలు (కొత్తపట్నం వైపు దారిలో), ఆర్చరీ, సమావేశం హై స్కూల్ (గ్రౌండ్ చర్చి సెంటర్ , జిల్లా జైలు దగ్గర ఒంగోలు. ఫెన్సింగ్, ఎస్వీకేఆర్ ఓరియంటల్ హై స్కూల్ గద్దలగుంట, ఒంగోలు. కావున ఉమ్మడి జిల్లాల పరిధిలోని పీఈటీ, పీడీలు ఆసక్తి కలిగిన విద్యార్థులతో ఆన్లైన్ ఎంట్రీ చేసుకుని, మాన్యువల్ ఎంట్రీ ఫార్మ్తో వచ్చి సెలెక్షన్స్లో పాల్గొనగలరని కోరారు. 17 సంవత్సరముల కేటగిరీలో పాల్గొనే ఇంటర్మీడియట్ విద్యార్థులు పదవ తరగతి మార్కుల లిస్టు, ఆధార్ కార్డు, జ్ఞానభూమి చైల్డ్ ఐడి నెంబరు, సంబంధిత ప్రిన్సిపల్ ధ్రువీకరణముతో నిర్వాహకులకు సమర్పించి పాల్గొనవచ్చు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ వివరములకు 9963992557, షూటింగ్, ఆర్చరి వివరములకు 919393636001, ఫెన్సింగ్ వివరాలకు 9849429839 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 26)**

పట్టణ ఎస్ఐ టి కిషోర్ బాబును గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ పామూరు పట్టణంలో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దారపనేని రాజేంద్ర, పోక నాయుడు బాబు, యర సింగ్ రాయుడు, మల్లే రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వాలు అత్యధికంగా చేయాలి

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 26)**



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ్యత్వం తో ప్రారంభం అయిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు చేయడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, గిద్దలూరు అసెంబ్లీ లో అత్యధిక సభ్యత్వాలు చేయడం కోసం ప్రతి నాయకుడు పని చేయాలని కోరారు. రాష్ట్ర సభ్యత్వాలు జాతీయ నాయకత్వం నిర్ణయించిన ఒక కోటి చేయడం లో గిద్దలూరు అసెంబ్లీ ముందు వరసలో ఉండాలని కోరుకుంటునన్నారు.

## గుంత చెన్నంపల్లి మాజీ సర్పంచ్ని పరామర్శించిన మాజీ సింగల్ విండో అధ్యక్షులు బోయల్ల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 26)**

సిఎస్ పురం మండలం గుంత చేన్నంపల్లి మాజీ సర్పంచ్ కొత్త తిరుపతయ్య ఇటీవల కాలంలో బైక్ ఆక్సిడెంట్ వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నారు వారి ఆరోగ్య రీత్యా సిఎస్ పురం మాజీ సింగల్ విండో అధ్యక్షులు బోయాల నారాయణరెడ్డి మనో ధైర్యం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో వరికుటి హనుమంతు తోటా రవికుమార్ సిఎస్ పురం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ పనులు పర్యవేక్షించిన నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)**

ఒంగోలు నగరంలో రోజువారీ జరుగుతున్న శానిటేషన్ పనుల పర్యవేక్షణలో భాగంగా, నగర పాలక సంస్థ కమీషనర్ కె.వెంకటేశ్వరరావు గురువారం ఏబీఎం కాలేజీ గ్రౌండ్స్ , 9వ డివిజన్ లో గల ఎన్టీఆర్ కాలనీలో పర్యటించారు. గౌరవ కమిషనర్ ముందుగా ఏబీఎన్ కాలేజీ గ్రౌండ్స్ నందు అక్కడి వాకర్స్ క్లబ్ వారు ఇచ్చిన వినతి మేరకు అక్కడ వారితో కలిసి, వారి వినతి మేరకు వాకింగ్ ట్రాక్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను ఈరోజే తొలగించి వాకర్స్కు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరచాలని శానిటరీ ఇన్స్పెక్టర్కు సూచించారు. తరువాత కమిషనర్ 9వ డివిజన్లో గల ఎన్టీఆర్ కాలనీలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, కొత్తపట్నం రోడ్లో రోడ్ పైన ఉన్న మురుగు నీరు ఎందుకు కాలువలోకి వెళ్ళటం లేదో సానిటరీ ఇన్స్పెక్టర్ ని అడిగి తెలుసుకొని, వెంటనే జేసీబీ సహాయం తో కచ్చా కాలువ తీసి ఆ మురుగు నీరు పోయే విధముగా చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. తరువాత పట్టణ ప్రణాళిక సిబ్బందితో అదే ప్రాంతంలో సర్వే చేసి మార్క్ చేసిన యెడల ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితో కాలువ నిర్మాణము చేపట్టేవిదంగా చర్యలు తీసుకొంటాము అని తెలిపారు. తరువాత కమిషన్, ఎన్టీఆర్ కాలనీ మొదటి లైన్ ఆక్రమించిన డొంక రోడ్ ని పరిశీలించి వెంటనే ఆక్రమణలను తొలగించాలి అని పట్టణ ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. తర్వాత ఎన్టీఆర్ కాలనీలో అక్కడి ప్రజలతో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు కాలనీ లో ఉన్న కాలువలను శుభ్రపరచవల్సిందిగా కోరారు.. కాలనీ లో కాలువలను శుభ్రపర్చకుండా ఉన్నందుకు సానిటరీ ఇన్స్పెక్టర్ పైన ఆగ్రహం వ్యక్తం చేసారు. అలానే ఎన్టీఆర్ కాలనీ లో పలు అడ్డ రోడ్లలో మురుగు నీరు పోవుటకు కాలువలు లేవు అని, ఆయా ప్రాంతాల్లో కాలువలని కట్టే విధముగా చర్యలు తీసుకోగలరు అని కమిషనర్కి విన్నవించుకొన్నారు. దీనికి స్పదించిన కమీషనర్ గారు త్వరలోనే చర్యలు చేపడతాము అని వారికీ చెప్పారు. ఎన్టీఆర్ కాలనీ 6 వ రోడ్ లో ప్రజలకి తాగునీటికి కోసం పైప్లైన్ వేసేవిధముగా చూడాలి అని కోరగా, పైప్లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల జరుగుతూఉన్నా కారణంగా మంచి నీరు ఇవ్వలేకపోయాము అని కొద్దీ రోజులలో అందరికి పైప్ లైన్ ద్వారా నీరు వస్తాయి అని చెప్పారు. ఈ పర్యటనలో కమిషనర్తో, ఏబీఎన్ కాలేజ్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్, 9వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నాయకులు పట్టణ ప్రణాళిక విభాగపు సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్, రాజీవ్ గృహకల్ప సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దామచర్ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారు

### బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)**



ఒంగోలులో కేంద్రములో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాలు 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 30వ డివిజన్లో నత్తల కనకరావు ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ముఖ్య అతిథిగా హాజరైన సభలో పాల్గొని ప్రసంగించారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ అరాచక పాలనను అంతమొందించి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ఏర్పడి 100 రోజులు దాటింది అని ఇప్పుడు ప్రజలు హాయిగా గుండెలమీద చేయి వేసుకొని నిద్రిస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగులకు సకాలములో జీతాలు అందుతున్నాయని,వృద్దులకు,.వికలాంగులకు వృద్ధాప్య పెన్షన్లు పెంచి సమయానికి అంద చేయుచున్న చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియచేస్తూ మన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. గతములో ఆయన ఎమ్మెల్యే ఉన్న కాలములోనే అభివృద్ధి అంటే ఏమిటో ఒంగోలు ప్రజలకు తెలిసింది అని. 2019 లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత ఒంగోలులో ఒక్క బొచ్చ సిమెంట్ గానీ మట్టి గానీ ఏసిన దాఖలాలు లేవని. ఈ ఒంగోలు అసెంబ్లీ కి 5 సార్లు ఎంఎల్ఏ గా రెండు సార్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తి సంపాదనే ధ్యేయంగా పని చేసి ఒంగోలు అసెంబ్లీ అభివృద్ధి విషయములో పూర్తిగా నిర్లక్ష్యము వహించి ప్రజల సమస్యలను పట్టించు కోలేదు కనుకనే మొన్న జరిగిన ఎన్నికలలో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారనితెలుపుతూ ఈ రోజు న కొందరు వైఎస్ఆర్సీపీ నాయకులు జనసేన పార్టీ లో చేరటం వెనుక జగన్ మోహన్ రెడ్డి కుట్రలో భాగమేనని ఎన్డీయే కూటమిని విచిన్నము చేయాలని , ఒక పద్ధతి ప్రకారము ఆయన బందువులను, సన్నిహితులను కూటమి పార్టీలలోకి పంపుతున్నారు అని విమర్శిస్తూ వీళ్ళందరూ 2029 ఎన్నికల నాటికి తిరిగి సొంత గూటికి వెళ్ళటం ఖాయమన్నారు. కేవలం గత 5 సంవత్సరాలలో అవినీతి పరముగా సంపాదించిన సొమ్మును కాపాడు కోవడం కోసం మాత్రమే కూటమిలో చెరుచున్నారు అని కూటమి పార్టీలు కూడా చాలా జాగ్రత్తగా ఉండవలసిన సమయము ఆసన్నమైందని పార్టీ లోకి ఆహ్వానించే ముందే వారి గత చరిత్ర ఏమి ఆశించి వారు పార్టీ లోకి వస్తున్నారని తెలుసుకొని చేర్చుకుంటే మంచిదని ఆయన సూచించారు. బిజెపి ఎప్పుడూ కూడా ఎన్డీయే కుటమి ఐక్య మత్యముగా కలిసి పనిచేసుకోవాలనే కోరుకుంటుందన్నారు.

# సిఎం జగన్ ఎమ్మెల్యేగా మిగిలిపోయాడు

### తెలుగుదేశం పార్టీ నాయకుడు వర్ల రామయ్య

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)**



ముఖ్యమంత్రిగా ఐదేళ్లు పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి శాసనసభ సభ్యుడిగా మాత్రమే మిగిలిపోయారని తెలుగుదేశం పార్టీ సభ్యులు వర్ల రామయ్య అన్నారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24 ఎన్నికల ఫలితాలు వచ్చిన దగ్గర నుండి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మతి చెలించిపోయి వ్యక్తిగా ఉండి ఏదో మాట్లాడాలని మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. నదిలో కొట్టుకుపోయి వ్యక్తి ఏది దొరికితే అది పట్టుకొని బయటకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తారని ఈయన కూడా ఇదే పరిస్థితిలో కొనసాగుతున్నాడని అన్నారు. సాక్షాత్తు తిరుమల స్వామివారి ప్రసాద లడ్డు కల్తీ జరిగిందని సాక్షదారులతో ఉంటే ఇది రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నారని జగన్మోహన్ రెడ్డి ఆయన ఖండించారు. తిరుమలలో లడ్డు ప్రసాదం కల్తీ విషయాల్ని బయట పెట్టేందుకు తాను కూడా తిరుమల కి వస్తున్నానని అన్నాడని భక్తుల మనోభావా లను అర్థం చేసుకొని తిరుమలకు వెళ్లకుండా ఆగిపోవాలని ఆయన తెలిపారు. నేను హైందవుడును అని చెప్పి తిరుమలకి రావాలని ఆయన అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు పూర్తిగా విఫలమైందని అలాంటి తరుణంలో భక్తులు ఆవేశాలకు ఆగ్రహాలకు గురికాకుండా ఉండేందుకు ఆయన తిరుపతి రావద్దని తెలియజేశారు. చాలామంది కూటమి ప్రభుత్వంలోని పార్టీలలో చేరే విషయంపై కమిటీ చర్చించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సూచన చేశామని ఆయన తెలియజేశారు. 29 ఎన్నికల్లో కూడా తెలియజేసిన కోటను ప్రభుత్వం ప్రభంజనం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు హగ్గయ్యరాజు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.25,116 లు సాయం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)**

ఆర్.ఎం.పి వైద్యుల ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులు సహాయార్థంగా 25,116 రూపాయలు చెక్కును ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్కు ఒంగోలు మండల రూరల్ కమిటీ సభ్యులు అందజేశారు. సహాయం చేసిన ఆర్ఎంపీ డాక్టర్లకు దామచర్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి కృష్ణారావు, కోశాధికారి జాన శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. భాస్కర్, జిల్లా కోశాధికారి కే. రాజగోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుధాకర్, రమేష్, అనిల్, ఖాజావలి, నాగిరెడ్డి ,వెంకట లక్ష్మి, నాగమణి, బ్రహ్మం, తదితరులు హాజరయ్యారు.

## 8వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 26)**

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 8వ వార్డులో గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాషా , 3 సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు ముల్లా ఖాదర్ వలి, ముక్కర కిరణ్, అమని, రమేష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. 100 రోజులలో టీడీపీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టి అమలు చేస్తుందో స్థానిక ప్రజలకు వివరించారు.

## మాగుంట పార్వతమ్మకు నివాళులర్పించిన మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు (పి.యస్.ఆర్)





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 26)**

నెల్లూరు మాగుంట వారి స్వగృహంలో నిన్న స్వర్గస్తురాలైన మాగుంట పార్వతమ్మ భౌతిక కయానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్కుమార్లతో కలసి పార్వతమ్మ భౌతికాయానికి నివాళులర్పించిన మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి గానీ, పార్వతమ్మ గాని రాజకీయాల్లో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

# టీడీపీతోనే అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)
తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని 30వ గద్దలగుంట నందు జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆవరణంలో మొక్కలను నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు, అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 30 లక్షలు రూపాయల నిధులు గద్దలగుంట కమ్యూనిటీ హాల్ కోసం వెచ్చించి నిర్మాణం చేపట్టామని అన్నారు. గడిచినా ఐదు సంవత్సరాలు భవన నిర్మాణాన్ని ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. తిరిగి మళ్ళీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 10 లక్షల రూపాయలను వెచ్చించి మొత్తం 40 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజలకు కమ్యూనిటీ హాల్ ను అందుబాటులో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. చిన్న చిన్న కుటుంబాల వారు శుభకార్యాలు చేసుకోవాలంటే లక్షల రూపాయలు ఇచ్చి కళ్యాణ మండపాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో ఒక 300 మందికి సరిపడా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించామని అన్నారు. తెలుగుదేశం అంటే అభివృద్ధి అంటే తెలుగుదేశం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కే. వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆదిపూడి శాండిల్య, తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు మదన్, కొటారి నాగేశ్వరరావు, మేరీ రత్నకుమారి గుర్రాల రాజు విమల్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# దిబ్బలరోడ్డు పార్కు పనులు పూర్తి చేయాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)
ఒంగోలు నగరం 48వ డివిజన్ దిబ్బల రోడ్ లోని పార్క్ కొరవ పనులను పూర్తి చేసి ప్రారంభించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. 48వ డివిజన్ దిబ్బల రోడ్డులోని పార్కును సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించినది. పార్కును ప్రారంభించకపోవడాన్ని నిరసన తెలిపారు. పార్కు పనులు మొదలుపెట్టి ఎనిమిది నెలల కావస్తున్నా ఇంకా పూర్తి చేయలేదు. ఈ పార్క్ వల్ల మూడు డివిజన్ల ప్రజలు వాకింగ్ జిమ్ చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు రంగారాయుడు చెరువుకు వెళ్ళవలసి వస్తుంది. కాంట్రాక్టర్ లోపల జిమ్ పరికరాలు అమర్చలేదు.వాటిని అమర్చే మిగిలిన కొరవ పనులను పూర్తి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. నగరపాలక సంస్థ పాలకవర్గం అధికారులు పట్టించుకోని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు లేకపోతే పాడుబడి పోయే ప్రమాదం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ శాఖా కార్యదర్శులు జీ బీష్మాచారి, జి ఆదిలక్ష్మి, నాయకులు డి. ఏడుకొండలు, పాపని సుబ్బారావు, కే రాజేశ్వరి, యన్.ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

# ఆపదలో ఆపద్భందువు సీఎం సహాయ నిధి

## విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 26)
అత్యవసర శస్త్ర చికిత్స అవసరమైన అద్దంకి నియోజకవర్గంలోని 5గురికి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.25,84,400 మంజూరు ధ్రువ పత్రాలను అందజేశారు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్. చెక్కులు అందుకున్న వారిలో అనపర్తి మరిదం, కాలేయ మార్పిడి, కుంకుపాడు (గ్రామం), అద్దంకి (మం), రూ.15,00,000, రావిపాటి వీరాంజనేయులు, మోకాలి మార్పిడి, నార్నెవారిపాలెం (గ్రామం), జె పంగులూరు (మం), రూ.2,17,200, పెంట్యాల సుబ్బారావు, మోకాలి మార్పిడి, బల్లికురవ (గ్రామం), రూ. 2,17,200, రావూరి అరవింద్, డిస్క్ ఆపరేషన్, చవిటిపాలెం (గ్రామం), సంతమాగులూరు (మం) రూ. 2,50,000లు అందుకున్నారు.

# చరిత్రలోని స్మృతులను నేటి తరానికి తెలియజేయాలి

## ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 26)
మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల నందు జరిగిన మాచర్ల వరద 1964 పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో జరిగిన స్మృతులను నేటి తరానికి తెలియజేసి. ఆనాడు జరిగిన సంఘటనలను ఎదుర్కొన్న విధివిధానాలను భవిష్యత్తు తరాలకు అందజేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పావులూరి సతీష్ కుమార్ రచించిన 1964 మాచర్ల వరద పుస్తకాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కవితలు కథలు రచనలు చేయాలంటే ప్రశాంత వాతావరణంలో పుస్తకం తీసుకొని మంచి ఆలోచనలతో పూర్తి చేయవచ్చని అన్నారు. చరిత్రకు సంబంధించిన రచనలు చేయాలంటే ఎన్నో వ్యయప్రయాసలతో కూడుకున్నదని అన్నారు. చరిత్రను పరిశీలించేందుకు అన్ని రకాల పరిశోధనలు చేయాల్సి ఉంటుందని ఎవరి వద్ద నుండి విమర్శలు తలెత్తకుండా సృజనాత్మకతను జోడించి రచనలు చేయటం అనేది కత్తి మీద సాము లాంటిదని అన్నారు. చరిత్రపై రచనలు చేసిన సతీష్‌ను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఘనంగా సత్కరించారు. భావితరాలకు గత చరిత్రకు సంబంధించిన పరిశోధనలు చేసి ఆనాడు ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను ప్రజలకు కంటికి కట్టినట్టుగా పుస్తక రచన చేయడం అభినందనీయమని అన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదములు

## నూర్ భాషా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దూదేకుల మస్తానయ్య



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 26)
గత సోమవారం జరిగిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి అందుకు రూ.100 కోట్ల రూపాయల నిధులను ఏర్పాటు చేస్తానని చెప్పడం అభినందనీయమని రాష్ట్ర నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల మస్తానయ్య సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మస్తానయ్య కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర నూర్ భాషా సంఘం తరపున సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎం.డి. ఫరూక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పటినుండో ఎదురుచూస్తున్న నూర్ భాషా సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు వచ్చే క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదం పొందుతుందని తెలియజేయడం శుభ పరిణామమని, నూర్ భాషాలైన దూదేకుల కులస్తులను చంద్రబాబు గౌరవించడం అనేది హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే రాష్ట్రంలో నూరు భాషా దూదేకుల కులస్తులకు నామినేటెడ్ పదవులలో ప్రత్యేక స్థానం కల్పించి గౌరవించాలని, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్‌గా అత్యంత వెనుకబడిన ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి అవకాశం కల్పించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నూరు బాషా సంఘం పట్టణ అధ్యక్షులు డి.పెద్ద హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు దూదేకుల కాసిం, డివిజన్ కార్యదర్శి డి.గురవయ్య, మార్కాపురం పట్టణ సంఘం సభ్యులు డి.కాసిం, డి.బాబు, డి.వలి, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి, మంచినీటి కుళాయి, ఖాళీ స్థలం పన్నులు వెంటనే చెల్లించాలి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)
ఒంగోలు నగర ప్రజలకు ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె. వెంకటేశ్వరావు వారి విజ్ఞప్తి, 2024-25 ఆర్థిక సంవత్సరము నకు సంబంధించిన మొదటి అర్ధ సంవత్సరము ముగియుటకు ఇంకనూ కేవలం 4 రోజులు మాత్రమే కలదు. ఒంగోలు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్నులు, మంచినీటి కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు వెంటనే చెల్లించవలసినదిగా తెలిపారు. పన్ను వసూళ్ళ యందు భాగముగా నగరము నందు పర్యటించగా 2.28లక్షలు చెక్కు ద్వారా చెల్లించియున్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ యాజమాన్యం నందు దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ నందు షాపు రూముల అద్దె వసూలు నిమిత్తము వెళ్ళి బకాయిలు చెల్లించని వారి షాపులకు సీలు వేయుట జరిగినది. షాపు రూములు లీజుదారులకు తెలియజేయునది ఏమనగా నగరపాలక సంస్థకు చెల్లించవలసిన అద్దె బకాయిలు వెంటనే చెల్లించవలసినదిగా కోరారు. లేని యెడల సదరు షాపులను స్వాధీనపరుచుకొని తిరిగి వేలం నిర్వహించబడుతుందన్నారు. బకాయి దారులపై చట్టపరమైన చర్యలు గైకొనబడునని తెలిపారు. సకాలములో పన్నులు చెల్లించి ఒంగోలు నగర అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు. ముందుగానే పన్నులు చెల్లించిన వారికి ఒంగోలు నగరపాలక సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# నూతన ఎస్ఐని కలిసి ఘనంగా సత్కరించిన రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వ రంగసాయి యాదవ్



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 26)
హనుమంతునిపాడు ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కె.మాధవరావును గురువారం సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వ రంగసాయి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రంగసాయి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు. సన్మానించిన నాయకులకు ఎస్సై ధన్యవాదాలు తెలిపారు.ఎస్సైని సత్కరించిన వారిలో మండల నాయకులు రమేష్ రెడ్డి, శేషయ్య మిట్టపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు గురుకృష్ణ, దాసరిపల్లి ప్రసాద్, ఐ టి డి పి యూనిట్ ఇంచార్జ్ ఎండ్లూరి అశోక్ తదితరులు ఉన్నారు.

# నూకసానిని సన్మానించిన గునుపూడి భాస్కర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)
ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా ఆళ్ల చెరువు వారి ఓణీల మహోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 26)
వైభవంగా ఆళ్ల చెరువు వారి ఓణీల మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై దీక్షితకు ఆశీర్వాదాలు అందించారు ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి. గురువారం నాడు త్రిపురాంతకం పట్టణంలోని త్రిపురాంతకే శ్వరాలయం సన్నిధిలోగల ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో ఆళ్ల చెరువు సాంబశివరావు కోటేశ్వరిల కుమార్తె దీక్షిత ఓనిల మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సంఘం(ఏజిటియుపి ఎస్ఎస్) రాష్ట్ర కార్య నిర్వహణ ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి, త్రిపురాంతకం మండల విద్యాశాఖ అధికారులు తులసి మల్లికార్జున నాయక్, రాజశేఖర్ రెడ్డి, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి బట్టు రామారావు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్ బాబు హాజరై ఓణీల మహోత్సవం జరుపుకుంటున్న దీక్షితకు ఆశీర్వాదాలు అందించారు. అదేవిధంగా దీక్షిత చదువులో బాగా రాణించి మంచిస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీరావలి, చెంచయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్ ,వెంకట దాసు ,రమణమూర్తి ,సాంబశివరావు, తాతయ్య చెరువు వెంకటరామయ్య, నాయనమ్మ ,సావిత్రి ,బంధు మిత్రులు పాల్గొని పెద్ద ఎత్తున ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా దీక్షిత తల్లిదండ్రులు ఆళ్ల చెరువు సాంబశివరావు కోటేశ్వరి మాట్లాడుతూ ఓణీల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని దీక్షితకు ఆశీర్వాదాలు అందించిన బంధుమిత్రులందరికీ అభినందనలు తెలిపారు.

# మాగుంట పార్వతమ్మకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)
నెల్లూరు నందు మాగుంట పార్వతమ్మ భౌతికకాయాన్ని సందర్శించి ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు నివాళు లర్పించారు. ఆయనతో పాటు నగర మేయర్ గంగాడ సుజాత, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
8 | 27.09.24
శనివారం

# గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

## వచ్చే ఏడాది నుంచి గురుకుల డిగ్రీ కాలేజీలు
## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 26)
విద్యకే ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ఏపీఎస్ డబ్ల్యు అరైయిస్ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి శ్రీ.డోలా బాల వీరాంజనేయస్వామి ప్రకాశం జిల్లా సింగరాయకొండలో అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. ఐ.ఐ.టీ – నీట్ శిక్షణ, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం నుంచే సింగరాయకొండ గురుకుల పాఠశాలలో ఐఐటి, నీట్ కోచింగ్ ప్రారంభిస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి గురుకులాల్లో డిగ్రీ కళాశాలలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో మొట్టమొదటిగా సింగరాయకొండలో గురుకుల డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందిస్తాం. చదువు అయిపోయి బయటకు వెళ్లే ప్రతి విద్యార్థి ఏదో ఒక నైపుణ్యంతో బయటికి వెళ్లాలి. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యంగా నైపుణ్య శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఎంబీబీఎస్ మొదటి విడత కౌన్సిలింగ్‌లో మెడికల్ సీట్లు సాధించిన వివిధ గురుకులాల్లోని 40 మంది విద్యార్థులకు మంత్రి అభినందనలు తెలిపారు.

## మాగుంట పార్వతమ్మకు నివాళులర్పించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 26)
నెల్లూరు పట్టణంలో స్వర్గస్తులైన మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఆరో వార్డులో స్వర్ణాంధ్ర 2047 ప్రోగ్రాం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 26)
పొదిలి 2 సచివాలయం పరిధిలోని ఆరో వార్డులో స్వర్ణాంధ్ర 2047 ప్రోగ్రాంలో భాగంగా 2047 నాటికి భారతదేశ సమగ్రాభివృద్ధి సాధించడంలో, వికసిత భారత్ ఏ2047లో ఒకటిగా ఎదగడానికి మన ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అభివృద్ధి చెందాలి అనే విషయం మీద అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొదిలి -2 సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా తమ తమ ఆలోచనలను అలాగే సలహాలను తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముక్కర కిరణ్, బెంజిమెన్, నజీర్, ఇతర నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం చెప్పినవన్నీ చేసి చూపిస్తాం
### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 26)
ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలను నెరవేర్చి తీరుతామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు ఘంటాపథంగా తెలిపారు. "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 7వ రోజు గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న దుష్ట పాలనను అంతమొందించి అధికారంలోకి వచ్చిన చంద్రన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి కార్యక్రమాన్ని చేసి చూపిస్తామని, మనది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజల మన్ననలు పొంది ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ముందుకు పాలన సాగిస్తున్నామన్నారు. ప్రజావేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ కడియం శేషగిరి, స్థానిక నాయకులు బొమ్మినేని వెంకటేశ్వర్లు, గంజి వీరయ్య, శివపురం మురళీ, బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచులు ముచ్చుకుంట్ల రామ సుబ్బయ్య, బోధనబోయిన గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి నరసింహులు, మండల ఎంపీడీఓ, మండల ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో ఆంజనేయరెడ్డి, మండల అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటపాటి, పువ్వాడి, యారవ





(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 26)
సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పామూరు పట్టణంలో ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ కోటపాటి జనార్దన్ రావు, పువ్వాడి వెంకటేశ్వర్లు యారవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఇంటి వద్దనే అవ్వాతాతలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ అందజేశారు. అన్నక్యాంటీన్‌లతో లక్షలాది మందికి ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం అన్నారు. మెగా డీఎస్సీ తో నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించామన్నారు. రైతు కష్టం తీర్చేందుకు రూ.1674 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిల చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు యారవ శ్రీనివాసులు, బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి రమణయ్య, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య, ఎంపీటీసీ నాయబ్ రసూల్ ,తెలుగుదేశం నాయకులు అమీన్ బాబు, గౌస్ బాషా, మాజీ సర్పంచి కావేటీ సుబ్బయ్య , కోడిగుడ్లపాడు సర్పంచి కొండబాబు, మన్నం రమణయ్య, ఎలమందల రహిముల్లా , బిజెపి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పలపాటి హరిబాబు, నారాయణ, విజయకుమార్, దేవరపు మాల్యాద్రి, కావేరి రసూల్, కోటపాటి నరసింహారావు, కోటపాటి రాజా, గొట్ల గూడూరు, సర్పంచి వై.బాల, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినులకు సైన్స్ ల్యాబ్ రికార్డులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 26)
పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)- గిద్దలూరు నందు నిర్వహిస్తున్న హైస్కూల్ ప్లస్ (బాలికలు) కళాశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థినీలకు అవసరమైన సైన్స్ ల్యాబ్ రికార్డులను యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య గురువారం పంపిణీ చేశారు. తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. దాత డాక్టర్ మొర్రి.పిచ్చయ్య మాట్లాడుతూ.. చదువుకోవడానికి పేదరికం అడ్డు రాదని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని, విద్యార్థులను మోటివేషన్ చేశారు. ప్రతి విద్యార్థి సామాజిక స్పృహ కలిగి సామాజిక బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి.అనురాధ అధ్యక్షత వహించి దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రసూల్, కళాశాల సిబ్బంది రాజేంద్రప్రసాద్, సగీర్, కాశయ్య, కృపాదానం, శోభారాణి తదితరులు పాల్గొని దాతను అభినందించారు. విద్యార్థులు దాతకు ధన్యవాదాలు తెలిపారు.

## స్వర్ణాంధ్ర 2047 మండల స్థాయి అధికారుల సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 26)
మండల కేంద్రమైన ఉలవపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఎన్.విజయ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర -2047నకు సంబంధించి మండల స్థాయి అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అభివృద్ధి చెందాలో అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. నూతన ప్రభుత్వం 100 రోజుల కాలంలో పెంపు అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు న్యాయమైన ఆహారం మెగా డీఎస్సీ వరదల కారణంగా పునరావాస కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచారన్నారు. స్వర్ణాంధ్ర డాక్యుమెంట్లు కోసం తమ సెల్ ఫోన్ లో సచివాలయ సిబ్బంది అందించే కరపత్రాల్లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. మండలంలోని ఆయా శాఖల సంబంధించిన అధికారులు వారికి సంబంధించిన విషయం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. విజయ, రెవెన్యూ, అగ్రికల్చర్ , ఆర్టికల్చర్, ఐసిడిఎస్, డిఆర్‌డిఏ అధికారులు పాల్గొన్నారు.

## ఒంగోలు 37వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు , ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆదేశాలను సారం, ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 37వ విజన్‌లోనే 86వ బూతు నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మేడికొండ మోహన్ రావు, యూనిట్ ఇంచార్జ్ ఆలా నరసింహారావు , 81వ బూత్ ఇంచార్జ్ నిడమానురి పావని, 86వ బూత్ ఇంచార్జ్ పోటు పద్మావతి, 88వ ఇంచార్జ్ బెజవాడ మురళీకృష్ణ, సీనియర్ నాయకులు చౌదరి, సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కార్యక్రమం
### ఏవో వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 26)
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల వ్యవసాయ అధికారి సి. హెచ్. వెంకటేష్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం -2005 పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు మరియు సిబ్బంది, రైతుసోదరులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వ్యవసాయ అధికారి వెంకటేష్ కోరారు.

## సీతారాంపురంలో ఇది మంచి ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 26)
హనుమంతుని పాడు మండలం సీతారాంపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన స్కూలు ఎస్ఎంసి చైర్మన్ పి నాయబ్రోస్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం 100 రోజులకు సందర్భముగా స్కూలు ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది ప్రసాద్ రెడ్డి , గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కనకరాజు, జిలాని మురళి రెడ్డి, మస్తాన్ సుబ్బయ్య, గంగాధర్, దేవవరం పాప బత్తిని రవితేజ,వెంకటేశ్వర్లు ఎలి మెంటరీ స్కూల్ చైర్మన్ డేగా వెంకటకృష్ణ హరిజన పాలెం స్కూల్ చైర్మన్ కళ్ళు శేఖర్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# నిరుపేదలకు ఆరోగ్య భరోసా కల్పించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 26)

మాచర్ల నియోజకవర్గ పరిధిలోని ఇరువురు వ్యక్తులు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అండగా నిలబడ్డారు. గురువారం జానీ భాష, సిలార్ బి ఇద్దరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 26 వేలు 56 వేల మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆరోగ్యశ్రీ అందుబాటులో లేని రోగాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేసి వారికి అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తూ ఉందన్నారు.

# రూ.7.14 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 26)

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని 1090 స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరైన రూ.7.14 కోట్ల చెక్కును సంఘ సభ్యులకు గురువారం అందించారు. మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్వయం సహాయక సంఘ సభ్యులను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ రుణాలు పొందిన సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. వ్యాపార రంగం తో పాటు సామాజిక రాజకీయంగా అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో అందరికంటే ముందున్న విషయాన్ని గుర్తించాలన్నారు. కట్టెల పొయ్యిలతో ఇబ్బందులు పడుతున్న మహిళల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు ఆనాడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా దీపం పథకం ద్వారా అనేకమందికి గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళల కొరకు ఎన్నికల్లో ప్రకటించిన హామీలను అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని వాటిని త్వరలోనే అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు.

# పాఠశాలలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 26)

పీ.ఎం.శ్రీ పథకంలో పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. గురువారం విద్యాశాఖ పై తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారులతోనూ ఇదే సమయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పీ.ఎం.శ్రీ పథకంలో ఇప్పటి వరకూ వచ్చిన నిధుల వివరాలను అధికారులు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ మొదటి దశలో చేపట్టిన పనులను అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. నాణ్యత విషయంలోనూ నిర్లక్ష్యం లేకుండా చూసుకోవాలని, ఆయా విషయాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ-2 లు సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను కూడా రెగ్యులరుగా పరిశీలిస్తూ ఉండాలని ఆమె చెప్పారు. ఈ విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే ఎంఈఓ-2 లపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఇఓ సుభద్ర, డిప్యూటీ డిఇఓ సామా సుబ్బారావు, సమగ్ర శిక్ష డీ.ఈ. నమ్మయ్య, ఏ.పి.ఓ.మాధవీలత, డీ.సీ.డీ.వో. ప్రమోద, ఏ.ఎం.వో. రమేష్, ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,



## పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

## రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కందుల దుర్గేష్

## రాష్ట్ర ప్రభుత్వ పండుగ శ్రీ పోలేరమ్మ జాతరకు

## ప్రభుత్వం నుండి 50 లక్షలు మంజూరు జీఓను కలెక్టర్‌కు అందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి, సెప్టెంబర్ 26)

వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గురువారం పట్టు వస్త్రాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమర్పించి అమ్మవారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రులకు ఘనంగా స్వాగతం లభించింది. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మంత్రులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికారు. దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వెంకటగిరి ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పోలేరమ్మ జాతరకు మీరు రావాలి, గతంలో రాష్ట్ర పండుగగా నిర్ణయం చేసారు కాని ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు లేవని, మీ రాకతో పాటు ఈ జాతర బాగా జరిగేందుకు ఆర్థికంగా నిధులు కూడా సమకూర్చమని అడగడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న నన్ను దేవాదాయ శాఖాధికారులను పిలిచి, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ఆధ్యాత్మిక కేంద్రాల్లో రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆరు పండుగలను మాత్రమే ప్రభుత్వం గుర్తించిందని, దీనికి మరొక రెండు పండుగలు శ్రీకాకుళం జిల్లాలోని కోట బొమ్మాలి, పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో ఉన్నటువంటి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగే



ఉత్సవాలను కలిపి ఎనిమిది పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో గడిచిన నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్ర పండుగగా గుర్తించమని పలువురు అడిగినా దీనిని ఆమోదించలేదు కాని చివరి సంవత్సరం ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని రాష్ట్ర పండుగలకు అవసరమైన నిధులు ఆయా ఆలయాలకు సరైన ఆదాయాలు లేకపోతే వారికి కూడా దేవాదాయ శాఖ నుంచి నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగకు ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక మంత్రిని ఎంపిక చేసి అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలు ఇవ్వడానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేశ్ ని ప్రభుత్వం ఎంపిక చేసి చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారులు అందరు సమన్వయం చేసుకొని ఈ పండుగను మంచి వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రోజు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేశ్ అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు. మొట్టమొదటిగా వెంకటగిరి శాసనసభ్యులు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయ శాఖ నిధుల నుండి అవసరమైనటువంటి ఇటువంటి పండుగలకు రూ.50 లక్షల వరకు ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని జి.ఓ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి నటువంటి సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అతి పవిత్రంగా నిర్వహించుకోవాలని ఉద్దేశంతో 8 రాష్ట్ర పండుగలలో తొలి పండుగగా ఇక్కడ వెంకటగిరిలో ఉన్నటువంటి పోలేరమ్మ కార్యక్రమాన్ని నిర్వహించడం, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ర ప్రభుత్వం ప్రతినిధిగా నేను ఇక్కడికి వచ్చి ఇక్కడ మంత్రివర్యులు, శాసనసభ్యులు, అధికారుల సమక్షంలో పట్టువస్త్రాలని లాంచనప్రాయంగా అమ్మవారికి సమర్పించడం చాలా ఆనందకరం, అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ సత్య నారాయణ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, వెంకటగిరి శాసనసభ్యులు కొరుగొండ్ల రామకృష్ణ, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా,పోలేరమ్మ దేవస్థానం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గంలో పర్యాటకాభివృద్ధికి తొలి అడుగు

## వివిధ అంశాలను పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

## సానుకూలంగా స్పందించిన మంత్రి

## పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హామీ





(షణ్ముఖ వెలుగు, కోవూరు, సెప్టెంబర్ 26)

కోవూరు నియోజకవర్గంలో ఉన్న వివిధ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారు రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరకు విచ్చేసిన మంత్రిని.. వెంకటగిరిలోని తెలుగుగంగ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి వివిధ అంశాలపై ఆయనకు వినతిపత్రం అందించారు. కనిగిరి రిజర్వాయర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి కందుల దుర్గేష్‌కు విన్నవించారు. అదేవిధంగా ఇందుకూరుపేటలో ఉన్న మైపాడు బీచ్ నుంచి కొత్త కోడూరు వరకు రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. దీని ద్వారా రెండు ప్రాంతాల మధ్య పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆమె వివరించారు. అలాగే దక్షిణ భారత సబర్మతిగా పేరుగాంచిన పల్లిపాడులోని పినాకినీ గాంధీ ఆశ్రమాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ గ్రామాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, దానికి తోడు రాష్ట్ర పర్యాటక శాఖ తరఫున ఆశ్రమాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఆయా ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# చిరకాల మిత్రుడు సత్యాకు అభినందనలు తెలిపిన డాక్టర్ హర్ష

## కాలేజీ చదువుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న వైనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 26)

ఏ దేశమేగినా,ఎందు కాలిడినా,ఏ పీఠమెక్కినా, ఎవ్వరెదురైనా...పొగడరా ఈ తల్లి భూమి భారతిని అన్నట్లుగా ఈ కాలేజి మిత్రులు మరలా కలుసుకొని కాలేజి కాలం నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించు కున్నారు. ఆ ఇరువురు కాలేజి కాలం నాటి మిత్రులు ఎవరో కాదు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా నియామింప బడిన దామచర్ల. సత్య ఒకరు కాగా, మరొకరేమో ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో ఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్తగా పని చేస్తున్న డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్. వివరాలలోకి వెళితే ప్రకాశం జిల్లా, తూర్పు నాయుడు పాలెంకు చెందిన దామచర్ల.సత్య నారాయణ అలియాస్ సత్య విశాఖపట్నం లోని గీతం యూనివర్శిటీ లో చదువుకునే రోజుల్లో, ఆంధ్రా యూనివర్శిటీ లోని శాతవాహన హాస్టల్ నందు ఉంటూ పీజీ కోర్సు చదువుతున్న గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతానికి చెందిన మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ తో స్నేహం ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ వారిద్దరూ కళాశాల కాలం నాటి జ్ఞాపకాలు అప్పుడప్పుడూ గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించు కోవడం జరుగు తోంది.ఈ నేపథ్యంలో తన చిరకాల మిత్రుడు దామచర్ల సత్యాకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి పదవిని కేటాయించగానే డాక్టర్ హర్ష బుధవారం తన కాలేజీ కాలం నాటి మిత్రుడైన సత్యాను కలుసుకొని, బొకెను ఇచ్చి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.తన మిత్రుడు సత్య భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థాయిలో మంచి పదవులను పొందాలని తాము భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ విలేఖరులకు తెలిపారు.



# నాయుడుపేట ఐక్య కాపరుల సహవాస (ఎన్.ఈ.పి.ఎఫ్) ప్రథమ ప్లీనరీ సమావేశం



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, సెప్టెంబర్ 26)

నాయుడుపేటలో మీలియస్ కమ్యూనిటీ సెంటర్ పీటర్ పాల్ లూథర్ సంఘ దేవాలయ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక కాబడిన కార్యవర్గంను సేవ కొరకు దైవదాసులు హస్తనిక్షేపణ ద్వారా ప్రతిష్ట జరిగింది. కార్యవర్గ సభ్యులు అధ్యక్షులుగా ఎస్ఎమ్. వినయ్ కుమార్, ప్రెసిడెంట్‌గా మైకేల్ బెన్హార్, వైస్ ప్రెసిడెంట్ గా శరత్ బాబు, సెక్రటరీగా బి. ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా కె.సురేష్ పాల్, ట్రెజరర్‌గా ఎస్.మురళీధర్, సలహాదారులుగా ఎస్.ఏసుపాదంలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా దైవ సేవకులు వూల రవికుమార్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో 75 మంది దైవ సేవకులు హాజరయ్యారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందించే అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకోండి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, సెప్టెంబర్ 26)

మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ని స్థానిక బస్టాండ్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి .పెంచల్ రెడ్డి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎమ్మార్వో. మాజీ మండల టిడిపి అధ్యక్షులు రావి పెంచల రెడ్డి టీడీపీ మండల అధ్యక్షులు రావి లక్ష్మి నరసారెడ్డి ,సొసైటీ అధ్యక్షులు బుదల్ల వీరారాఘవ రెడ్డి . బిజెపి మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి .బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బట్టల కృష్ణయ్య . మండల స్థాయి అధికారులు. కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రు నివాళుల మధ్య మాగుంట పార్వతమ్మ అంతిమయాత్ర



### అంతిమ యాత్రలో పాల్గొన్న నెల్లూరు, ప్రకాశం జిల్లాల మాగుంట శ్రేయోభిలాషులు, అనుచరులు, బంధువర్గం
### ప్రభుత్వ లాంఛనాలతో మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు
### హాజరైన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
### జిల్లా కలెక్టర్, ఎస్పీతో సహా హాజరైన అధికారులు

















(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, సెప్టెంబర్ 26)

ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యురాలు, కావలి ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు నెల్లూరులో ఘనంగా జరిగాయి. అనారోగ్యంతో బాధపడుతున్న మాగుంట పార్వతమ్మను గత ఆదివారం చెన్నై అపోలో ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు. ఆమె బుధవారం ఉదయం మరణించింది. ఆమె పార్థీ ఉదయాన్నే నెల్లూరులోని మాగుంట లేఔట్‌లో ఉన్న సరస్వతి నగర్‌లోని మాగుంట సుబ్బరామిరెడ్డి స్వగ్రామునకు తరలించారు. కడసారి ఆమె పార్థీ యువదేహం చూసేందుకు ఒక నెల్లూరు జిల్లా నుంచే కాక, ప్రకాశం జిల్లా నుంచి కూడా రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు వందల సంఖ్యలో పాల్గొని ఆమె పార్థీవదేహానికి నివాళులర్పించారు. కడసారి ఆమె పార్థివ దేహాన్ని చూసేందుకు జనాలు తండోపతండాలుగా వచ్చారు తన భర్త మా గుంట సుబ్బరామిరెడ్డి చేసిన సేవలోనే మాగుంట పార్వతమ్మ సేవలు చేసి అటు నెల్లూరు జిల్లాలోనూ, ఒంగోలు జిల్లాలోని ప్రజల గుండెల్లో నాటకం పోయింది. ముఖ్యంగా ఆమె కావలి శాసనసభ్యురాలుగా ఉండేటప్పుడు అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టి మానవతా దృకత్వంతో అనేక మందికి గొప్ప దానాలు చేసింది. ఇక తమ నాయకురాలు మాగుంట పార్వతమ్మ లేదన్న దీంతో పార్టీ నాయకులు కార్యకర్తలు తండోపతండాలుగా వచ్చి కడసారి ఆమెకి వీడ్కోలు పలికారు. మాగుంట పార్వతమ్మ మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో వాళ్ళ చేసిన సేవలను మరువలేవని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మాగుంట పార్వతమ్మ నిలబడి పోతుందని వారి సంతాప సందేశాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి సంతాప సందేశం లో పేర్కొంటూ మాగుంట పార్వతమ్మ అటు ఒంగోలులోను, ఇటు నెల్లూరులోనూ పలు సేవా కార్యక్రమాలకి సొంత నిధులు ఖర్చుపెట్టి సేవా కార్యక్రమాల్ని అభివృద్ధి చేశారని వారు కొన్ని ఆడారు.

మా దైవాన్ని కోల్పోయాం
ఒంగోలు పార్లమెంటు సభ్యులు
మాగుంట శ్రీనివాసులురెడ్డి

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి మరొకరికి గాయాలు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, సెప్టెంబర్ 26)

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోనే వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగరాయకొండ మండలం పెద్దకనమల్ల గ్రామానికి చెందిన బక్క మంతులు వెంకటేశ్వర్లు (48) జరుగుమల్లి నుంచి టంగుటూరు వైపు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ వెనకవైపు కూర్చున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న సిఐ హాజరత్తయ్య గాయాలైన వ్యక్తిని 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.



## నేడు చాకలి ఐలమ్మ జయంతి వేడుక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 26)

మెరిసే విప్లవ ధ్రువతార,దొరల పెత్తనాన్ని ఎ దిరించిన ధిశాలి, తెలంగాణ సాయుధ పోరాటానికి దారి చూపిన వీరమాత ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ, సాయుధ పోరాటానికి తొలి భూ పోరాటానికి నాంది పలికింది దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించింది, భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, వీరనారి తెలంగాణ తల్లి, సాయుధ పోరాట యోధురాలు, చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు ఆదర్శంగా తీసుకోవాలి, ఈ రోజు ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రజక, ఉద్యోగ, ఉపాధ్యాయులు,మరియు బీసీ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కనిగిరి బాల వెంకటరమణ మాజీ సొసైటీ ఫెడరేషన్ డైరెక్టర్, పేరూరి వెంకటేశ్వర్లు రిటైర్ టీచర్, చందలూరు శ్రీను ఉపాధ్యాయులు పాల్గొన్నారు.











## కాటూరివారిపాలెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 26)

కాటూరివారిపాలెంలో మన అన్నగారు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు టీడీపి, జనసేన నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు 100 రోజుల పాలన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మున్సిపాలిటీ ఆఫీస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతిరావు, మాజీ ప్రెసిడెంట్ కాటూరి నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కుద్దుస్, పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, తానికొండ వెంకట్రావు, దంతులూరి వెంకట్రావు, సామంతపూడి నాగేశ్వరరావు, చాగంటి రాజశేఖర్, చెన్నారెడ్డి, వెంకటేష్, రావిపాటి అశోక్, బూత్ కన్వీనర్ కాటూరి హనుమంతరావు, ఉప్పు బాబు, కాటూరి వెంకట్రావు, రాజశేఖర్, రైతు సోదరులు, ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## "దేవర" ను బ్లాక్ చేశారు...

### ఇద్దరికే 400 టిక్కెట్లు
### మార్కాపురంలో అభిమానులకు అందని టిక్కెట్లు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 26)

ప్రభుత్వ నిర్ణయం మేరకు రూ 210 నే ధర... కానీ బయట రూ 500 పైనే...జూనియర్ ఎన్టిఆర్ సినిమా "దేవర" ను బ్లాక్ చేశారు. 27న సినిమా విడుదల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అర్ధరాత్రి షో కి అనుమతి ఇవ్వడంతో ఆ థియటర్‌లో ఉన్న అన్నీ టిక్కెట్లు బ్లాక్ చేసి అధిక ధరకు బయట అమ్మకానికి పెట్టారు. థియటర్‌లో ఉన్న టిక్కెట్లని ఇద్దరి అధీనంలో ఉన్నట్లు సమాచారం. థియటర్‌లో కాకుండా బయట వ్యక్తి దగ్గర 500 పైగా రేటు పెట్టి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. దీనితో అభిమాన నటుడు సినిమా చూద్దామనుకున్న వారికి నిరాశే మిగిలింది. 27 మార్నింగ్ షో టిక్కెట్లు కూడా థియటర్ వారి బ్లాక్ చేసి తమ వారికి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయం మేరకు థియటర్ యాజమాన్యం 210 రూపాయలకు ఇవ్వాలి. కానీ వాటిని కొంత మందికి ఇచ్చి అధిక ధరలకు విక్రయం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయని థియటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు.

## మాగుంట పార్వతమ్మకు ఘనంగా నివాళులర్పించిన బైరెడ్డి, దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 26)

ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, కావలి మాజీ శాసనసభ్యులు మాగుంట పార్వతమ్మ మంగళవారం స్వర్గస్తురాలైనారు. గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ మా గుంట పార్వతమ్మ సంపన్న కుటుంబంలో జన్మించిన సేవాగుణం, మానవీయ విలువలతో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, భర్త దివంగత సుబ్బరామిరెడ్డి వారసురాలిగా రాజకీయ ప్రవేశం చేసి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఆమె మృతి చెందారన్న వార్త ప్రకాశం జిల్లా వాసులను శోకసముద్రంలో ముంచేసిందన్నారు. 1996లో ఒంగోలు పార్లమెంటు సభ్యురాలిగా, 2014లో కావలి శాసన సభ్యురాలిగా సేవలందించారని దారపనేని, బైరెడ్డి కొనియాడారు. గడ్డం వెంకటరత్నం, మిరియం సుబ్బరాయుడు, కౌలూరి ఖాజా రహమతుల్లా, దారపనేని రాజేంద్ర, నరసింహనాయుడు, నాగరాజు, యర సింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వెంకట్ రెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఆవోపా, వామ్ ఆదోని వారి ఆధ్వర్యంలో "స్వర్ణామృత ప్రాసనం" మందు 3వ విడత పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఆదోని, సెప్టెంబర్ 26)

సెప్టెంబర్ 27 వ తేదీన వికాస తరంగిణి వారి సహకారంతో శ్రీ కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో ఒక అపురూప రోగనిరోధక శక్తి వర్ధక స్వర్ణామృతలిప్రాసనం " ( బంగారంతో చేసిన మందు) 6 నెలల నుండి 16 సంవత్సరాల పిల్లలకు పుష్యమి నక్షత్రం రోజున 27-9-2024 శుక్రవారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం (రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన ) ఆదోని నందు ఉదయం 7 గంటలకు అమూల్యమైన వెలకట్టలేని ఈ మందును అవోపా , వామ్ వారు అందజేస్తున్నారని అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ప్రాచీన కాలం నుంచి శిశు సంస్కారంలో ఒకటి అయిన " స్వర్ణప్రాసనంలి" ఔషధంవలన రోగ నిరోధక శక్తి పెంచడం, మేధాశక్తిని పెంచడం, ఆయుష్షును, చర్మ సౌందర్యాన్ని పెంచడం, మానసిక శారీరక ఎదుగుదలను దోహదం చేయడం, స్మరణ శక్తి, గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి అభివృద్ధి చేయడం, గ్రహ వ్యాధులనుండి దీర్ఘకాలం రక్షించడం లాంటి ఎన్నో విధాల లబ్ధి చేకూరుస్తుందని, దీర్ఘాయువు ఆయుర్వేదిక్ కేంద్ర- జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉన్న స్వాములవారు తెలిపారు. ఈ క్రింది వారికి 27-9-2024 తేదీ లోపల ఎస్ఎంఎస్ ద్వారా గాని, వాట్సాప్ ద్వారా కానీ, 98494 78178 నెంబర్‌కు ఫోను ద్వారా గాని, వ్యక్తిగతంగా వచ్చి గాని పిల్లల పేర్లు రిజిస్టర్ చేయించుకున్న వారికి మాత్రమే ఔషధాన్ని అందజేస్తామని అవొపా, వామ్ ఆదోని, అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా వివరించారు. పిల్లల పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన వారి వివరాలు వంకదారు శ్రీనాథ్ గుప్తా అధ్యక్షులు, అవోపా, రాయల్ ట్రేడర్స్, మున్సిపల్ షాప్ నెంబర్ 5, మెయిన్ రోడ్ ఆదోని, ఫోన్ 98494 78178ను సంప్రదించాలన్నారు.

# పోలేరమ్మ తల్లి మొక్కు చెల్లించుకున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





**అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించిన సోమిరెడ్డి**
**ఎన్నికల్లో గెలిపించమని గత ఏడాది అమ్మవారిని కోరుకున్నాను**
**శ్రీ పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో భారీ మెజార్టీతో విజయం సాధించాను**
**సర్వేపల్లిలో పర్యాటక అభివృద్ధికి కృషి**
**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**
**సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు**
**అల్లీపురంలో అల్పాహార విందుకు హాజరైన మంత్రి దుర్గేష్**
**మంత్రి కందులకు ఆత్మీయ స్వాగతం పలికిన సోమిరెడ్డి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 26)**

మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే మళ్లీ నెల్లూరుకు వచ్చి పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. సర్వేపల్లిలో పర్యాటక అభివృద్ధికి అనేక వనరులున్నాయి. కోడూరు బీచ్, వేళాంగిణి మాత చర్చి, వెంకటాచలం సమీపంలో నిర్మాణంలో ఉన్న నగర వనంతో పాటు ఇతర ప్రాంతాలను సందర్శిస్తామన్నారు. ఆయా ప్రాంతాలను మెగా టూరిజం ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేస్తామన్నారు. తీర ప్రాంతంలో బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించడంతో పాటు నగర వనాలను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కోడూరు వేళాంగిణి మాత చర్చి వద్ద వసతుల కల్పనకు చర్యలు చేపడతామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పర్యాటక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. మా ప్రభుత్వంలో పర్యాటక అభివృద్ధిపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలిచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటుకు మార్గదర్శకాలిచ్చారు. ఈ విషయంలో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో ముందుకు సాగుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాల ద్వారా పర్యాటక ప్రాంతాలతో పాటు ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తోందన్నారు. రాబోయే రెండేళ్లలోనే పర్యటక పరంగా స్పష్టమైన మార్పు చూపించబోతున్నామన్నారు. మంత్రి కందుల దుర్గేష్, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ సహకారంతో సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

## వీధి దీపాలు వెలుగని వైనం పట్టించుకోని పంచాయతీ అధికారులు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 26)**

ఉలవపాడు మండల పరిధిలోని చాగల్లు గ్రామ పంచాయతీ ఇందిరానగర్ కాలనీలో గత పది రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదు. అక్కడ కుక్కల బెడద పాములు బెడద ఎక్కువగా ఉండటంతో రాత్రిపూట ఆడవాళ్లు పిల్లలు బయట తిరగాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారు. గతంలో కొంతమంది పాము పాటు కూడా గురి అయినారు. స్థానిక ప్రజలు ఎన్నిసార్లు పంచాయతీ వారికి విన్నవించుకున్న పట్టించుకునే ఆనవాలు కనబడలేదు. ఇకనైనా పంచాయతీ అధికారులు మేలుకొని వీధి దీపాలు వెలిగేటట్లు చేసి సమస్యను పరిష్కరించవలసిందిగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## అన్న క్యాంటీన్ కు రూ.10,116లు విరాళం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 26)**

గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు బెస్తవారిపేటకు చెందిన బనగానపల్లె బాబులయ్య, తన వంతు సహకారంగా రూ.10,116లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల ఆదాము, పెద్ద ఎల్ కెటి, డీకే, దూదేకుల చిన్న ఖాదరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలి

**ఆర్డబ్ల్యూఎస్ డి ఇ లక్ష్మణ**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 26)**

ప్రజలకు రక్షిత మంచి నీరు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మణ ఆయన స్థానిక ఎన్ఏపి పంప్ హౌస్ ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నగర పంచాయతీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా నిత్యం రక్షిత మంచినీరు విడుదల చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి, టిడిపి మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మైనార్టీ నాయకులు ముల్లా ఖయ్యూం, వెంకట్రావు, పాల్గొన్నారు.

## నెల్లూరు 19వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 26)**

నెల్లూరు రూరల్ నియజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ రామలింగాపురం సెంటర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వివరించారు. 3000 రూపాయల పెన్షన్ ను 4000 రూపాయలు చేసి ఒకటో తేదీ ఇంటింటికి వచ్చి పెన్షన్ ను అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు కి దక్కుతుందన్నారు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పేదోళ్ల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటాం. పేదల ఆకలి తీర్చేందుకే 5 రూపాయలకే అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. విజయవాడను వరదలు ముంచెత్తిన, 74 ఏళ్ళ వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కష్టపడిన తీరును ప్రపంచం అంతటా కూడా ప్రశంసించిందని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నెల్లూరు మురళి, 19వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు డిష్ రమేష్, రాజగోపాల్, లీలా మోహన్ రెడ్డి, కోరెం వేంకటేశ్వర్లు, ప్రవీణ్, కాయల మధు, ప్రసాద్, జల్లి కుమార్ (బుల్లి), గురుస్వామి రమేష్, రఘు రామిరెడ్డి, కిరణ్, కరుణాకర్, సుధీర్, మల్లి, మదు , సుధా, వంశీ, సుబ్బారావు, రవి, ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం అన్యాయం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 26)**

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేరు మార్పును ఉపసంహరించుకోవాలని లేకపోతే ఆర్యవైశ్యులకు అవగాహన కల్పించి నిరసన తెలుపుతామన్నారు. భాషా ప్రయక్త తెలుగు రాష్ట్రాల కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, అసువులు బాసిన మహనీయుని త్యాగనికి స్ఫూర్తిగా గుర్తుగా 1985 డిసెంబర్ నెలలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు విశ్వవిద్యాలయంను నెలకొల్పి తరువాత కాలంలో ఆ విద్యాలయానికి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం సమాజానికి తెలిసేలా వారి పేరును ఏర్పాటు చేస్తే నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం అన్యాయమన్నారు. తక్షణమే శ్రీ పొట్టి శ్రీరాములు పేరును పునరుద్దరించి ఆయన గౌరవాన్ని కాపాడాలని కోరారు.

## రూ.2లకే శుద్ధ జల నీటిని అందించాలి

**ఆదేశించిన రాష్ట్ర కార్యదర్శి కోటపాటి**



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 26)**

మండలంలో బట్ల గూడూరు గ్రామములో రూ.2.5 లక్షలతో తన సొంత ఖర్చులతో ఇటీవల కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించిన శుద్ధ జల కేంద్రాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జనార్ధ రావు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రూపాయలకే శుద్ధ జల నీటిని ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఫ్లోరైడ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రజలందరూ శుద్ధ జల కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బొట్లగూడూరు గ్రామస్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పోలేరమ్మ జాతర





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 26)**

వెంకటగిరి శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. పోలేరమ్మ జాతర రాష్ట్ర పండుగగా గుర్తించడంతో సీఎం చంద్రబాబు ఆదేశాలతో..అమ్మవారికి పట్టు వస్త్రాలను రాష్ట్ర పర్యాటక, దేవాదాయ శాఖా మంత్రులు కందుల దుర్గేష్,ఆనం రామనారాయణ రెడ్డి, స్దానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ తదితరులు సమర్పించారు.ఈ వేడుకల్లో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి,కోవూరు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ప్రశాంతి రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ,కలెక్టర్ వెంకటేశ్వర్,ఎస్పీ సుబ్బా రాయుడు, తదితరులు పాల్గొన్నారు. అలాగే అమ్మవారికి సారె,ప్రత్యేక కానుకలను ఆనం కుటుంబ సభ్యులు అందజేశారు.

## మాగుంట పార్వతమ్మకు ఎమ్మెల్యే ఇంటూరి నివాళి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 26)**

ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ కుటుంబసభ్యులు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి సానుభూతి తెలిపారు.